ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 31-12- 2024 సంపుటి: 15 , సంచిక: 272, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టుల్లో భాగస్వాములమవుతాం

### సీఎం రేవంత్‌తో మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్ల

**ఏఐ, క్లౌడ్ రంగాల్లో సహకరించాలన్న సీఎం**

**ఏఐ ప్రాజెక్టులపై ప్రజెంటేషన్ ఇచ్చిన శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, డిసెంబరు 30 (ప్రజాకలం ప్రతినిధి): "ప్రస్తుత, భవిష్యత్తు పారిశ్రామిక అవసరాలకు సరిపడా నైపుణ్యాలను సాధించడంపైనే యువత ఉపాధి అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది.

తరువాయి 2వ పేజీలో...

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ తెలంగాణకు ఆత్మబంధువు

### 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన నాయకుడు

**సోనియాగాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చిన గొప్ప నాయకుడు**

**ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం**

**శాసనసభలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు**

**మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం.. ఆమోదం**

హైదరాబాద్, డిసెంబరు 30 (ప్రజాకలం ప్రతినిధి): మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్నను ప్రదానం చేయాలని తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇటీవల మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించడానికి సోమవారం శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. ఇందులో మన్మోహన్‌కు భారత రత్న పురస్కారం ప్రదానం చేయాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టి సీఎం రేవంత్ ప్రసంగించారు. "మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన నాయకుడు. ప్రధాని హోదాలో తెలంగాణకు రాష్ట్ర హోదా కల్పించారు. తెలంగాణతో ఆయన అనుబంధం విడదీయలేనిది. పార్లమెంటు ఉభయ సభల్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందేలా చేసిన, రాష్ట్రానికి పురుడు పోసిన డాక్టర్‌గా మన్మోహన్ సింగ్‌ను తెలంగాణ సమాజం ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటుంది" అని అన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ ఇచ్చిన మాటను పార్లమెంట్ ప్రక్రియ ద్వారా నెరవేర్చే బాధ్యత తీసుకున్న



గొప్ప నాయకుడని కొనియాడారు. ఉద్యమాలను, ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని తెలంగాణ ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, అటువంటి మహనీయుడికి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలపడమే కాకుండా ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీకి ఎంత రుణపడి ఉంటారో.. మన్మోహన్ సింగ్‌కు కూడా అంతే రుణపడి ఉంటారని అన్నారు. "ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ (ఎల్‌పీజీ) విధానాలను తీసుకొచ్చి.. ప్రపంచ దేశాలతో మన దేశం పోటీ పడేలా తీర్చిదిద్దడంలో తెలంగాణ బిడ్డ పీవీ ప్రధానిగా

తరువాయి 2వ పేజీలో...



## 10 మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్, డిసెంబరు 30: తెలంగాణ క్యాడర్‌కు చెందిన 2021, 2022 బ్యాచ్ యువ ఐపీఎసలు పదిమందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా గ్రేహౌండ్స్‌లో ఏఎస్పీలుగా ఇంతకాలం విధులు నిర్వర్తించారు. వీరిలో కాజల్‌ను ఉట్నూరుకు, కె.రాహుల్ రెడ్డిని రాచకొండ పరిధిలోని భువనగిరికి, ఎస్.చిత్తరంజన్‌ను ఆసిఫాబాద్‌కు, బి.చైతన్య రెడ్డిని కామారెడ్డికి, పందెర చేతన్ నితిన్‌ను జనగామకు, విక్రాంత్ కుమార్ సింగ్‌ను భద్రాచలానికి, ఎన్.శుభం ప్రకాశ్‌ను కరీంనగర్‌కు, రాజేశ్ మీనను నిర్మల్‌కు, పి.మౌనికను దేవరకొండకు బదిలీ చేశారు. భద్రాచలం ఏఎస్పీగా ఉన్న అంకిత్ కుమార్ సంఖ్వార్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కమీషన్లు ఇస్తేనే బిల్లుల మంజూరు

### రాష్ట్రంలో మంత్రుల మధ్య అంతర్యుద్ధం


**- సీఎం రేవంత్‌కు, అల్లు అర్జున్‌కు ఎక్కడో చెడింది**

**- రేవంత్‌లో గొప్ప నాయకుడు ఎలా కనిపించారో.. పవన్ కల్యాణ్‌కే తెలియాలి: కేంద్ర మంత్రి సంజయ్**



కరీంనగర్, డిసెంబరు 30: కాంగ్రెస్ ప్రభుత్వంలో కమీషన్లు ఇస్తేనే బిల్లులు మంజూరవుతున్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పించాలని కోరుతూ తాజా మాజీ సర్పంచ్‌ల సంఘం నాయకులు

తరువాయి 2వ పేజీలో...



## జనవరి 9 వరకూ హరీశ్‌ను అరెస్టు చేయొద్దు

### ఫోన్‌ట్యాపింగ్ కేసులో మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపు

### క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబరు 30 (ప్రజాకలం): మాజీ మంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఆయనను అరెస్ట్ చేయరాదని ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను జనవరి 9 వరకు పొడిగిస్తూ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. అప్పటి మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు తనతోపాటు తన కుటుంబ సభ్యుల ఫోన్లను ఎస్ఐబీ అధికారులు ట్యాప్ చేశారన్న చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు డిసెంబరు 3న కేసు నమోదు చేశారు. అయితే, ఆ కేసును కొట్టేయాలంటూ హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై డిసెంబరు 5న విచారణ జరగ్గా.. హరీశ్‌రావును అరెస్ట్ చేయరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఈ పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. హరీశ్ తరపున సీనియర్ న్యాయవాది రామచంద్రరావు వాదిస్తూ రాజకీయ కక్షతోనే చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ.. హరీశ్‌రావుపై వచ్చిన ఆరోపణల స్వభావం తీవ్రమైనదని, ఫోన్ ట్యాపింగ్ చేయించడం ద్వారా స్వేచ్ఛ, గోప్యత హక్కులను హరించారని విమర్శించారు.

వాదనలు విన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జనవరి 9కి వాయిదా వేసింది. హరీశ్‌రావును అరెస్ట్ చేయరాదని, కేసును దర్యాప్తు చేసుకోవచ్చని ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది.

## కాంగ్రెస్‌లో మన్మోహన్‌కు ఎన్నో అవమానాలు



**అగ్రనేతల నుంచి అడుగడుగునా పరాభవాలు..**

**ప్రధానిగా పదేళ్లు వాటిని భరిస్తూనే దేశానికి సేవలు**

**విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబరు 30 (ప్రజాకలం): ప్రధానిగా మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు సోనియా గాంధీ కుటుంబం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొని దేశానికి సేవలందించారని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. మన్మోహన్ మరణంపై సోనియా కుటుంబం, కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని, ఇది వారి సంస్కారరాహిత్యానికి అద్దంపడుతుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఏడు రోజులు సంతాప దినాలు ప్రకటిస్తే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాత్రం నూతన సంవత్సర వేడుకల కోసం వియత్నాం వెళ్లారని, ఇదేనా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. మన్మోహన్ మరణ వార్త తెలియగానే ప్రధాని మోదీ వెంటనే నిర్ణయం తీసుకుని మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఎలా అంత్యక్రియలు జరిగాయో అదే రీతిలో నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిని ఆదేశించారని పేర్కొన్నారు. మన్మోహన్ స్మారక కేంద్రం నిర్మించాలని కూడా నిర్ణయించారని, దీని కోసం ట్రస్టు ఏర్పాటుకు మన్మోహన్ సతీమణితో మోదీ మాట్లాడారని తెలిపారు. బీజేపీని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెసకు లేదన్నారు.

**ప్రతి విషయాన్నీ రాజకీయం చేస్తున్నారు**

మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు సోనియా కుటుంబం ఆయనను ఎలా అవహేళన చేసి అవమానించిందో దేశ ప్రజలకు తెలుసని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోనియా, రాహుల్ షాడో ప్రధాలుగా వ్యవహరించారని విమర్శించారు. నాడు మన్మోహన్ అధ్యక్షతన క్యాబినెట్ ఆమోదించిన ఆర్డినెన్స్‌ను మీడియా సమక్షంలో రాహుల్ చించివేశారన్నారు. 2007లో మన్మోహన్ ప్రధాని హోదాలో 2జీ స్పెక్ట్రం వేలం వేయాలని టెలికాం మంత్రి ఏ రాజాకు లేఖ రాస్తే, దానికి విరుద్ధంగా సోనియా ఆదేశాలతో కుంభకోణానికి తెరలేపారని, ఈ కేసులో రాజా జైలుకు వెళ్లారన్నారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌కు ప్రపంచ దేశాల అధినేతలను ఆహ్వానిస్తే, భారత్ నుంచి ప్రధానికి కాకుండా సోనియా, రాహుల్‌కు ఆహ్వానాలు ఎలా అందాయని, వారు ప్రభుత్వ ప్రతినిధులుగా ఎలా హాజరయ్యారని ప్రశ్నించారు. ప్రధానిగా మన్మోహన్ పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విందుకు రాహుల్ ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో ప్రతి విషయాన్నీ రాజకీయం చేయడం, చివరికి బోర్లా పడటం రాహుల్ గాంధీకి అలవాటైందన్నారు.

**గొప్ప నేతలను అవమానించిన కాంగ్రెస్**

నెహ్రూయేతర కుటుంబాలకు చెందినవారు ప్రధాని, రాష్ట్రపతిగా ఉంటే వారి పట్ల అవమానకరంగా వ్యవహరించడం మొదటి నుంచీ నెహ్రూ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని ఆరోపించారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీలనూ ఇలాగే అవమానించారని పేర్కొన్నారు.


## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ ఖరారు చేసి భూసేకరణకు అనుమతివ్వండి

**కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన రాష్ట్ర సర్కారు**

**దక్షిణ భాగాన్ని విజన్-2047లో చేర్చిన కేంద్ర ప్రభుత్వం!**

హైదరాబాద్, డిసెంబరు 30 : రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం.. మళ్లీ కేంద్రం చేతికే వెళ్లింది! ఈ భాగాన్ని కేంద్రమే నిర్మించాలని, రహదారి కోసం సేకరించే భూములకు చెల్లించే పరిహారంలో వాటాను చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. అంతేకాదు ఉత్తర భాగంతో పాటు సమాంతరంగా దక్షిణభాగం పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని.. అలా సాధ్యం కాకపోతే, ఉత్తర భాగం పూర్తయిన వెంటనే దక్షిణ భాగం పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తూ కేంద్రానికి ఇటీవల లేఖ రాసింది. వాస్తవానికి కేంద్రం తెలంగాణకు ఆర్ఆర్ఆర్ మంజూరు చేసినప్పుడు.. ఉత్తర, దక్షిణభాగాలను తానే నిర్మించనున్నట్టు తెలిపింది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. దక్షిణ భాగాన్ని రాష్ట్రప్రభుత్వమే చేపట్టాలని నిర్ణయించి ఆ దిశగా పలు చర్యలు కూడా తీసుకుంది. ఇప్పుడు మాత్రం మనసు మార్చుకుని కేంద్రానికి లేఖ రాయడం గమనార్హం.

తరువాయి 2వ పేజీలో...



## రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టుల్లో

# భాగస్వాములమవుతాం

మొదటి పేజీ తరువాయి...

నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలపైనే ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుంది. అందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆకట్టుకున్నాయి" అని మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల అన్నారు. హైదరాబాద్ వచ్చిన సత్య నాదెళ్లను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌లు ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సత్య నాదెళ్లతో గంటకు పైగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీతోపాటు నగరంలో 200 ఎకరాల్లో నిర్మించబోయే ఏఐ సిటీ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ సాంకేతికత, ఈ రంగంలో ఉపాధి అవకాశాలపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యం, నగరంలో ఏర్పాటవుతున్న అంతర్జాతీయ ఐటీ కంపెనీల వివరాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను సత్య నాదెళ్ల ప్రశంసించారు. ఉపాధి అవకాశాలు పెంచడంలో స్కిల్స్ వర్సిటీ తెలంగాణను మరోస్థాయికి తీసుకెళ్తుందన్నారు. పరిశ్రమల భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేయడం అద్భుతమైన ఆలోచన అని కొనియాడారు. స్కిల్స్ వర్సిటీతోపాటు యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ సహకారం ఉంటుందని సత్య నాదెళ్ల సీఎం రేవంత్‌రెడ్డికి హామీ ఇచ్చారు. నైపుణ్యాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులే హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ 50 నగరాల్లో ఒకటిగా నిలుపుతాయని అభిప్రాయపడ్డారు.

**ఏఐ, జెన్ ఏఐ, క్లౌడ్ రంగాల్లో సహకరించండి: సీఎం రేవంత్**

హైదరాబాద్‌లో ఏర్పాటైన తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, ప్రస్తుతం నగరంలో 10 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్‌లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిందన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెట్టుబడులను విస్తరిస్తున్నందుకు సత్య నాదెళ్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏఐ, జెన్ (జెనరేటివ్) ఏఐ, క్లౌడ్ రంగాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోందని, దీనికి మైక్రోసాఫ్ట్ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. నగరంలోని మేకగూడ, షాద్‌నగర్, చందన్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ మూడు డేటా సెంటర్లను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇవి కొన్ని నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దీనిపైనా సమావేశంలో చర్చ జరిగింది. త్వరగా వీటి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని సత్య నాదెళ్ల అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్

# తెలంగాణకు ఆత్మబంధువు

మొదటి పేజీ తరువాయి...

ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ వేసిన పునాదులే కారణం. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త ఆయన. ఆయన మరణం కుటుంబానికే కాదు.. దేశానికి, ప్రపంచానికే తీరని లోటు. నీతి, నిజాయతీ, నిబద్ధతలో ఎవరినైనా ఆదర్శంగా తీసుకోవాలంటే అది మన్మోహన్ సింగ్. దేశ ప్రధానిగా పదేళ్లపాటు పని చేసిన ఆయన ప్రజాస్వామ్య రక్షణ కోసం మాతో కలిసి ధర్నాలో కూర్చున్నారు. నాకు, ఉత్తమ్, కోమటిరెడ్డికి ఆ సంఘటన జీవితకాలం గుర్తుండిపోతుంది" అని వివరించారు. ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టి.. అనంతపురం, మహబూబ్‌నగర్‌ల్లో ఆ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాతగా గొప్ప పరిపాలన అందించడానికి పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తిగా భూ సేకరణ చట్టంలో మార్పులు చేశారని, 2013 భూసేకరణ చట్టంలో గ్రామంలో ఉన్న వారందరికీ పరిహారం ఇచ్చేలా చేశారని గుర్తు చేశారు. అటవీ హక్కుల రక్షణ చట్టం-2006 వల్లే పోడు భూములకు పట్టాలిస్తున్నామని చెప్పారు.

**తెలంగాణకు మన్మోహన్ ఆశీస్సులు**

"మన్మోహన్ మరణ వార్త విని.. ఢిల్లీ వెళ్లి ఆయన సతీమణిని కలిశాను. నివాళులర్పిస్తూ.. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అని పరిచయం చేసుకున్నాను. అప్పుడు.. కూర్చో అని చెప్పి, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇచ్చారు. ఆ రాష్ట్రాన్ని మీరు కష్టపడి అభివృద్ధి పథంవైపు నడిపించాలి. మన్మోహన్ సింగ్ ఆశీస్సులు తెలంగాణకు ఉంటాయని మన్మోహన్ సింగ్ సతీమణి చెప్పారు" అని సీఎం రేవంత్ వివరించారు. ఎన్నో విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ.. 140 కోట్ల మంది ప్రజలకు, అన్ని సంఘాలు, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి ఆర్‌ఎస్‌యూ వరకు, కమ్యూనిస్టుల నుంచి మిగతా అన్ని రాజకీయ పార్టీలు మన్మోహన్ సింగ్ విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం చేసే పరిస్థితి ఉందని చెప్పారు. క్లిష్టమైన పరిస్థితుల్లో ఆయన చతురతతో తెలంగాణ ఏర్పడిందని, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహం పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

**రాష్ట్రం ఉన్నంత వరకూ మన్మోహన్ పేరు: భట్టి**

తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం మన్మోహన్ పేరు చిరస్థాయిగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో మొట్టమొదటిసారి రైతు రుణమాఫీ చేశారని, రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ పథకానికి స్ఫూర్తి ఆయనేనని తెలిపారు. దేశ రాజకీయాల్లో మహోన్నత శిఖరాలకు ఎదిగి.. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ ఏర్పాటు చేసిన పునాదులపై సమున్నత ఆర్థిక సౌధాన్ని మన్మోహన్ నిర్మించారని మంత్రి శ్రీధర్‌బాబు కొనియాడారు. మన్మోహన్ సింగ్ తన పదేళ్లకాలంలో 114 విలేకరుల సమావేశాలు పెట్టినా.. మౌన ప్రధానిగా మీడియా, విపక్షాలు ప్రచారం చేశాయని ఆక్షేపించారు. దేశంలో ప్రస్తుతం ఉన్న స్టార్టప్‌లకు ఆయనే స్ఫూర్తి అని తెలిపారు. దేశంలో పేదల సంక్షేమం కోసం మైలురాయి లాంటి చట్టాలు తెచ్చిన ఘనత మన్మోహన్‌కే దక్కుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. భూ సేకరణ చట్టం, అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ, ఆహార భద్రత, సమాచార హక్కు, విద్యా హక్కు వంటి చట్టాలతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మన్మోహన్ గొప్ప మానవతావాది, ఆర్థిక శిల్పి, దార్శనికుడని మంత్రి దామోదర రాజనర్సింహ కొనియాడారు. విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొచ్చారన్నారు. మన్మోహన్ మేథస్సు, ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల గురించి ఈరోజు ప్రపంచం మొత్తం మాట్లాడుకుంటోందని, 15వ లోక్‌సభలో ఆయనతో కలిసి పని చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ మెట్రో, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నిధుల విడుదలలో ఆయన కృషి మరువలేనిదన్నారు. యువతకు స్ఫూర్తిగా, నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న మన్మోహన్ సింగ్ విగ్రహాలను అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కోరారు. ఢిల్లీలో చలి కాలంలో తాము పార్లమెంట్ ముందు ధర్నా చేస్తుంటే 90 ఏళ్ల వయసులో కూడా తమతోపాటు ఆయన కూర్చున్నారని. ఆనాటి ఫొటోను చూస్తే కన్నీళ్లు వచ్చాయని అన్నారు. ఐదు నెలల వయసులో తల్లిని కోల్పోయిన ఆయన అనేక కష్టాలు పడి ఉన్నత స్థానానికి చేరారని మంత్రి సీతక్క గుర్తు చేశారు. గొప్ప సంస్కరణల ద్వారా సంక్షేమానికి చట్టబద్ధత కల్పించారని, అందుకే ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఆకలి మనిషికి అతి పెద్ద శత్రువు అని గుర్తించి దాన్ని రూపుమాపేందుకు ఆహార భద్రత చట్టం తెచ్చారని, విద్యా హక్కు చట్టం తీసుకొచ్చి 30 వేల కొత్త పాఠశాలలు నిర్మించారని గుర్తు చేశారు.

**సంతాప దినాల్లో**

**రాహుల్ న్యూ ఇయర్ సెలబ్రేషన్: ఏలేటి**

మన్మోహన్‌కు నివాళులర్పించే క్రమంలో బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. "మన్మోహన్ మరణ వార్త తెలియగానే ప్రధాని మోదీ అక్కడికి వెళ్లారు. ఢిల్లీలో స్మారక చిహ్నం ఏర్పాటుపై నిర్ణయం ప్రకటించారు. తెలుగు బిడ్డ పీవీని పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గుర్తించలేదు. కానీ, ఆ పార్టీ ఇవ్వనంత గౌరవాన్ని భారత రత్న ప్రకటించి మోదీ ఇచ్చారు. ఆ కార్యక్రమానికి కూడా హాజరు కాకుండా సోనియా గాంధీ కక్ష పెట్టుకున్నారు. మన్మోహన్ మరణంతో దేశవ్యాప్తంగా సంతాప దినాలు ప్రకటిస్తే.. న్యూ ఇయర్ సంబరాల కోసం రాహుల్ గాంధీ వియత్నాం వెళ్లారు" అని వ్యాఖ్యానించారు. దాంతో మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుకొని, సంతాప తీర్మానంలో రాజకీయాలు వద్దని హితవు పలికారు. అయినా ఏలేటి అవే వ్యాఖ్యలు చేయడంతో మంత్రి పొన్నం జోక్యం చేసుకొని నిజమైన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కూడా ఈ విధంగా మాట్లాడరని, మధ్యలో పార్టీలోకి పోయిన వారు ప్రాధాన్యం కోసం ఈ విధంగా మాటాడుతున్నారని ఆక్షేపించారు. వివాదం మంచిది కాదని హితవు పలికారు. ఏలేటి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని అధికార పక్షం కోరగా.. తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. దేశానికి గతి, గమనాన్ని నేర్పిన వ్యక్తి మన్మోహన్‌సింగ్ అని, ప్రపంచంలో భారత దేశం ఐదో ఆర్థిక వ్యవస్థగా మారడం వెనుక కీలక భూమిక పోషించారని సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు కొనియాడారు. సంతాప తీర్మానాల్లో ఇతర అంశాలను చేర్చడం సరికాదని, కేటీఆర్ హుందాతనంతో మాట్లాడారని ఏలేటికి పరోక్షంగా చురకలంటించారు. వివాదం చేయడానికి అనేక వేదికలున్నాయని హితవు పలికారు. కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ తదితరులు మాట్లాడారు. అనంతరం మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. తర్వాత సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.

**ఆధునిక భారత్‌కు నిశ్శబ్ద రూపశిల్పి: కేటీఆర్**

సంతాప తీర్మానానికి పూర్తిగా మద్దతు తెలుపుతూ.. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి సంపూర్ణంగా మద్దతునిస్తున్నామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. భారతరత్నకు మన్మోహన్ అర్హులని చెప్పారు. "ఆయన గొప్పతనం, సామర్థ్యం, తెలివితేటలను తొలుత గుర్తించింది తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావు. ఆయనను ఆర్థిక మంత్రిగా నియమించారు. కేవలం 15 రోజులు మాత్రమే విదేశీ మారక నిల్వలు ఉన్న పరిస్థితి నుంచి ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా దేశాన్ని పరిగెత్తించారు. అనవసరపు డాంబికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా.. 'సింపుల్ లివింగ్.. హై థింకింగ్'కు పర్యాయపదంగా జీవించారు. ఆయన ఆధునిక భారత నిశ్శబ్ద రూపశిల్పి అని కొనియాడారు. లాయల్టీ (విశ్వాసం) అనేది రాజకీయాల్లో అరుదైన పదం. కానీ, తనకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ వెంట జీవితాంతం నిలబడ్డారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు కేసీఆర్ ఏడాదిన్నరపాటు మంత్రిగా పని చేశారు. అప్పట్లో కేసీఆర్‌కు ఇచ్చిన షిప్పింగ్ శాఖపై డీఎంకే అభ్యంతరం తెలిపింది. కేసీఆర్ ఒక్క క్షణం కూడా సంకోచించకుండా.. తెలంగాణ కోసమే వచ్చానంటూ ఆ శాఖను వెనక్కి ఇచ్చారు. అప్పుడు 'ఏ లక్ష్యం కోసం మీరు వచ్చారో ఆ లక్ష్యం ఫలించాలని మనసారా కోరుకుంటున్నాను' అని మన్మోహన్ అన్నారు" అని వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, బలం కారణంగా ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే రాష్ట్రం వచ్చిందన్నారు. ఎన్నో అడ్డంకులు, అభ్యంతరాలు ఉన్నా ప్రజాస్వామిక ఉద్యమాలకు ఆయన అండగా నిలబడ్డారని తెలిపారు. మన్మోహన్ గురించి మాట్లాడుకునేటప్పుడు పీవీని కూడా గుర్తు చేసుకోవాలని, గౌరవప్రదమైన వీడ్కోలు ఆయనకు దక్కలేదని, పీవీకి తప్ప ప్రధాన మంత్రులందరికీ ఢిల్లీలో స్మారకం ఉందని, పీవీకి కూడా స్మారకం ఏర్పాటు చేయాలంటూ తీర్మానం చేయాలని కోరారు. తాను కిరోసిన్ దీపాల కింద చదువుకుని దేశానికి వెలుగులు పంచిన గొప్ప నేత మన్మోహన్ సింగ్ అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కొనియాడారు. ఆయన పేరును స్కిల్ యూనివర్సిటీకి పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. దేశానికి అప్పు పుట్టని పరిస్థితి నుంచి ఆర్థికంగా బలోపేతమయ్యేలా పలు సంస్కరణలు అమలు చేశారని, కరెన్సీ నోట్లపై ఆర్బీఐ గవర్నర్‌గా సంతకం చేసిన ఆయన.. ఆర్థిక మంత్రిగా దేశ ప్రగతికి చెరగని సంతకం చేశారని చెప్పారు. "పార్టీ ఓటమిపై ఆంటోనీ కమిటీ వేసిన కాంగ్రెస్ పెద్దలు.. అందుకు పీవీ, మన్మోహన్ ఆర్థిక విధానాలే కారణమని తేల్చితే సీడబ్ల్యూసీ సమావేశంలో మన్మోహన్ కన్నీరు పెట్టుకున్నారు. లాలు ప్రసాద్ యాదవ్‌ను కాపాడేందుకు మన్మోహన్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడంపై రాజకీయ దుమారం రేగితే అప్పట్లో రాహుల్ గాంధీ మీడియా సమక్షంలోనే ఆర్డినెన్స్ పత్రాలను చించి అవమానించారు. కేంద్ర మంత్రి మండలి నిర్ణయాలను తప్పుబట్టిన ఘనత కాంగ్రెస్ నాయకులది" అని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో నిలిచిపోయే అతికొద్ది మంది నేతల్లో మన్మోహన్ ఒకరని, ఆయన విగ్రహాన్ని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నామని, అలాగే, ఢిల్లీలో పీవీ స్మారకం ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.

## ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ ఖరారు చేసి

# భూసేకరణకు అనుమతివ్వండి

మొదటి పేజీ తరువాయి...

"రోజురోజుకూ రాష్ట్రంతో పాటు హైదరాబాద్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఐటీ రంగం, ఫార్మా పరిశ్రమలు, లాజిస్టిక్ పార్కులతో ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతోంది. 15 సంవత్సరాల క్రితం నిర్మించిన ఔటర్ రింగు రోడ్డుపైనా వాహన రద్దీ పెరుగుతోంది. వచ్చే 5 ఏళ్లలో ఆ రద్దీ మరింత పెరుగుతుంది. ఆర్‌ఆర్‌ఆర్‌లో భాగంగా కేవలం ఉత్తరభాగాన్ని మాత్రమే నిర్మిస్తే ట్రాఫిక్ రద్దీని నియంత్రించలేం. ఈ రోడ్డుకు సమాంతరంగా దక్షిణ భాగాన్ని కూడా నిర్మించాలని నిర్ణయించాం. కానీ రెండు భాగాలూ ఒకేసారి నిర్మిస్తేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. లేదంటే దక్షిణ భాగంవైపు భూముల ధరలు, నిర్మాణ వ్యయం అధికమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో దక్షిణభాగం రోడ్డు అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి, భూసేకరణ ప్రక్రియ ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వండి. దక్షిణభాగం భూసేకరణకు అయ్యే వ్యయంలో రాష్ట్ర వాటా కింద 50 శాతం వాటాను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రెండు భాగాలనూ ఒకేసారి నిర్మించేందుకు ఏమైనా ఆర్థిక ఇబ్బందులుంటే.. ఉత్తరభాగం నిర్మాణం పూర్తయిన తరువాత రెండో విడత కిందైనా దక్షిణభాగం రహదారి పనులను ప్రారంభించండి" అని ఆ లేఖలో పేర్కొంది. ఉత్తర భాగం నిర్మాణానికి అవసరమైన భూసేకరణ 90-95% పూర్తయిందని, పరిహారం చెల్లించేందుకు ఆర్థిక అనుమతులు ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేసింది.

**కేంద్రం పరిధిలోనే..**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రీజినల్ రింగు రోడ్డును 2016లో మంజూరు చేసింది. అనంతరం 2017లో దానిని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించింది. ఉత్తర భాగం నర్సాపూర్ నుంచి తూప్రాన్-గజ్వేల్-జగదేవ్‌పూర్- భువనగిరి-చౌటుప్పల్ వరకూ 161.2 కిలోమీటర్లు ఉండగా, దక్షిణ భాగం చౌటుప్పల్ వద్ద ప్రారంభమై ఆమనగల్-షాద్‌నగర్ మీదుగా సంగారెడ్డి వరకు 189 కిలోమీటర్ల మేర ఉంటుందని తెలిపింది. వీటిలో మొదటగా ఉత్తరభాగం నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. భూ సేకరణ, అటవీ అనుమతులు, సహా వివిధ అంశాలతో దాదాపు ఆరేళ్లుగా రహదారి పనుల్లో జాప్యం జరగ్గా.. తాజాగా డిసెంబరు 27న జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) రహదారి నిర్మాణం కోసం టెండర్లను ఆహ్వానించడంతో కీలక అడుగుపడింది. ఇదిలా ఉండగా.. ఇక దక్షిణభాగం రహదారికి సంబం?ధించిన పనులను కేంద్రం వెంటనే చేపట్టలేదు. భారత్‌మాల పరియోజన-1, 2 ప్రాజెక్టుల్లో ఈ రహదారిని ప్రతిపాదించినా అది ముందుకు కదల్లేదు. అనంతరం ఎన్‌హెచ్‌ఏఐ కింద రిజర్వ్ చేసి ఉంచారు. ఇదిలా ఉండగా.. కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన విజన్-2047లో ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని చేర్చింది. దానికి 2031లో అవార్డు పాస్ చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది.అయితే.. ఉత్తర భాగం పూర్తయి, దక్షిణ భాగం పనులు మొదలు కాకపోతే భూముల ధరల నుంచి, రహదారి నిర్మాణ వ్యయం వరకూ అన్నీ పెరిగిపోతాయని గతంలోనే భావించిన రేవంత్ సర్కారు ఈ పనులు రాష్ట్రపరిధిలోనే చేపట్టాలని నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా వెంటనే రహదారి నిర్మాణం, అలైన్‌మెంట్, ఏ పద్ధతిలో రోడ్డును నిర్మించాలనే అంశాలపై ఐఏఎస్‌ల కమిటీని నియమించింది. ఫ్యూచర్ సిటీ, ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, బెంగళూరు హైవేలన్నీ అధిక భాగం ఈ మార్గంలోనే ఉండడంతో అలైన్‌మెంట్ ఖరారుపై చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని కమిటీకి సూచించింది. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' (డీపీఆర్) తయారీ కోసం టెండర్లను ఆహ్వానించింది. డీపీఆర్ తయారీ కోసం ప్రభుత్వం నవంబర్ 25న టెండర్లను ఆహ్వానించగా.. తుదిగడువు డిసెంబర్ 27 నాటికి ఒక్క టెండరూ దాఖలు కాలేదు. దాంతో రీకాల్ పేరుతో మళ్లీ జనవరి 20 వరకూ టెండర్లకు అవకాశం ఇచ్చారు. ఇలా ఈ రహదారి నిర్మాణం కోసం ఇంతస్థాయిలో కృషి చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఉన్నట్టుండి కేంద్రానికి లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఈ రహదారిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రసర్కారు కోరిన విధంగానే ఉత్తర భాగంతో సమాంతరంగా నిర్మిస్తుందా? లేక విజన్-2047లో భాగంగా పనులు చేపడుతుందా అన్నది తేలాల్సి ఉంది.

**మారిన అలైన్‌మెంట్..**

రాష్ట్రానికి ఆర్‌ఆర్‌ఆర్‌ను మంజూరు చేసినప్పుడు కేంద్రం ప్రాథమికంగా నిర్ణయించిన రూట్ మ్యాప్ ప్రకారం దక్షిణభాగం చౌటుప్పల్ దగ్గర ప్రారంభమై ఇబ్రహీంపట్నం, కందుకూరు, ఆమనగల్, చేవెళ్ల, శంకర్‌పల్లి మీదుగా సంగారెడ్డిలోని ఉత్తర భాగం రహదారికి అనుసంధానమవుతుంది. ఇది మొత్తం 189.2 కిలోమీటర్ల పరిధిలో ఉండగా.. దీని నిర్మాణానికి దాదాపు 2 వేల హెక్టార్ల భూమి అవసరమవనుంది. భూ పరిహారం కింద రూ.6,500 కోట్ల దాకా.. రోడ్డు నిర్మాణానికి రూ.16 వేల కోట్లకు పైగా నిధులు అవసరం అవుతాయని అధికారుల ప్రాథమిక అంచనాల్లో తేలినట్టు సమాచారం. ప్రాథమిక అంచనాలతో రూపొందించిన నమూనాలో.. ఉమ్మడి నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలంలోని తంగెడ పల్లి, చింతలగూడెం, కోతులాపురం, గుడ్డి మల్కాపురం గ్రామాలుండగా, సంస్థాన్ నారాయణపురం మండలంలో సంస్థాన్ నారాయణపురం గ్రామం, కొత్తగూడెం, జనగాం, వావిళ్లపల్లి గ్రామాలున్నాయి. మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం, అంతంపేట, మాల్ గ్రామాల మీదుగా రోడ్డు నిర్మాణం కానుంది. రంగారెడ్డి జిల్లాలోని ఆమన్‌గల్, షాద్‌నగర్, చేవెళ్ల మండలాల్లోని పలు గ్రామాల్లో రహదారి వెళ్లనుంది. సంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలో.. సంగారెడ్డి మండలంలోని నాగాపూర్, ఇరిగిపల్లి, చింతల్ పల్లి, కలబ్‌గూర్, తాళ్లపల్లి గ్రామాలుండగా, సదా శివపేట మండలంలో పెద్దాపూర్ గ్రామంలోనూ భూములు అవసరం కానున్నాయి. కొండాపూర్ మండలంలోని మల్కాపూర్, గిర్మాపూర్ గ్రాహాలు, హత్నూర్ మండలంలోని కాసాల, దేవులపల్లి, హత్నూర, దౌల్తాబాద్, సికింద్లాపూర్ గ్రామాలు కూడా ఉన్నాయి. చౌటకూర్ మండలంలో శివ్వంపేట, వెండికోల్, వెంకట కిష్టాపూర్, లింగంపల్లి, కోర్పోల్ గ్రామాలు, నర్సాపూర్ మండలంలో నాగులపల్లి, మూసాపేట, మహ్మదాబాద్, రెడ్డి పల్లి, కాజీపేట, తిరుమలాపూర్, గొల్లపల్లి, అచ్చంపేట, చిన్నచింతకుంట, పెద్దచింతకుంట, సీతారాంపూర్, రుస్తుంపేట, మంతూర్, మల్‌పర్తి, తుజాల్‌పూర్ గ్రామాలున్నాయి. శివ్వంపేట మండలంలో లింగోజీగూడ, పాంబండ, పోతులబొగుడ, కంసాన్‌పల్లి, గుండ్లపల్లి, ఉసిరికపల్లి, రత్నాపూర్, కొత్తపేట గ్రామాలుండగా, కౌడిపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామం సహా తూప్రాన్ మండలంలోని వెల్టూర్, జెండాపల్లి, నాగులపల్లి, ఇస్లాంపూర్, దాతార్‌పల్లి, గుండ్రెడ్డిపల్లి, మల్కాపూర్, వెంకటాయపల్లి, కిష్టాపూర్, నర్సంపల్లి గ్రామాల మీదుగా సంగారెడ్డిలోని ఉత్తర భాగానికి అనుసంధానం కానుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వమే ఈ భాగాన్ని నిర్మించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ అలైన్‌మెంట్‌లో పలు మార్పులు చేసినట్టు తెలిసింది. దాని ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధి ముగిసిన తరువాత రంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశమయ్యే దగ్గరి నుంచి సంగారెడ్డి వరకు ఉన్న రహదారిలో కొన్నిచోట్ల పలు కీలక మార్పులు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పుడు ఈ భాగం కేంద్రం పరిధిలోకి వెళ్లనుండడంతో అలైన్‌మెంట్‌పై కేంద్రమే నిర్ణయం తీసుకోనుంది.

**పాశ్చాత్యరీతిలో..**

రోడ్డుకు ఇరువైపులా పాశ్చాత్య దేశాల తరహాలో రెస్టారెంట్లు, బాంక్వెట్ హాళ్లు, స్టార్ హోటళ్లు.. ఇలా వాణిజ్య కార్యకలాపాలకు అనుకూలంగా ఉండేలా ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని నిర్మించాలని కేంద్రం ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే.. దారికి ఇరువైపులా సేకరించిన భూముల్లో రైతులకు కొంత వాటా ఇవ్వాలని కూడా కేంద్రం భావించినట్టు సమాచారం. కాగా.. జాతీయ రహదారుల నిబం?ధనల్లో మార్పుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు భూసేకరణకు ముందుగానే పరిహారానికి సంబంధించిన నిధులను కేంద్రానికి డిపాజిట్ చేయాల్సి ఉంది.

**అదనపు భూములు..**

ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం రహదారి కోసం సేకరించే భూములు కాకుండా.. దానికి అదనంగా రహదారికి ఇరువైపులా మరికొన్ని భూములను సమీకరించాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు, బెంగళూరు ప్రధాన నగరాలకు వెళ్లేందుకు ఈ మార్గం అనుకూలంగా ఉండడంతో రోడ్డుకు ఇరువైపులా పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్ పార్కులు, శాటిలైట్ టౌన్‌షిపలను ఏర్పాటుచేసే దిశగా రాష్ట్ర సర్కారు ఆలోచిస్తోంది. భూములను సమీకరించి.. పెద్ద పెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టించేందుకు అవకాశం ఉంటుందని కూడా భావిస్తోంది. అంతేకాకుండా సమీకరించిన భూములను లే అవుట్‌లుగా మార్చి, ఎకరాల వారీగా వెంచర్ వేయనున్నారు. అలా వేసిన వెంచర్లలో భూమి యజమానికి కొంత వాటా ఇచ్చి, ప్రభుత్వం కొంత వాటా తీసుకునేలా చర్యలు తీసుకోనున్నట్టు తెలిసింది. ఇదే విషయాన్ని కేంద్రానికి కూడా తెలపనున్నట్టు సమాచారం.

# కమీషన్లు ఇస్తేనే బిల్లుల మంజూరు

మొదటి పేజీ తరువాయి...



కరీంనగర్‌లో సోమవారం బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ బిల్లు మంజూరు చేయాలన్నా 8 నుంచి 14 శాతం కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర క్యాబినెట్‌లో కొందరు నిజాయితీపరులైన మంత్రులు ఉన్నారని, కమీషన్ల విషయం వారికి ఏమాత్రం నచ్చడం లేదన్నారు. బిల్లులు, కమీషన్ల విషయంలో మంత్రుల మధ్య అంతర్యుద్ధం జరుగుతోందని దుయ్యబట్టారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టడంపై ఉన్న శ్రద్ధ .. సమస్యల పరిష్కారంపై లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేలమంది మాజీ సర్పంచ్‌లకు రూ.1300కోట్ల బిల్లులు రావాల్సి ఉందన్నారు. వీరి పక్షాన బీజేపీ ఉద్యమిస్తుందని, కాంగ్రెస్ మెడలు వంచి బిల్లులు మంజూరయ్యేలా చూస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు తీరు వల్లే నేరాలు పెరిగాయని సంజయ్ విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు 28 శాతం పెరిగాయని, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడలేని చేతగాని సర్కార్ ఉందని దుయ్యబట్టారు. "రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు.. క్రైం రేటు పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డిలో గొప్ప నాయకుడు ఎలా కన్పించారో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కే తెలియాలి. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడింది. అది గంటల తరబడి చర్చించాల్సిన అంశమే కాదు. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్టై జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. ఆ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిన అవసరం ఏముంది? అల్లు అర్జున్‌పై కేసును విరమించుకున్నట్లు మృతురాలి భర్త ప్రకటించారు. ఇంకా దీనిపై రాద్ధాంతం ఎందుకు?" అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై చర్చ జరగకుండా దారి మళ్లించేందుకు కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్సేనని, భారతరత్న ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావును ఎందుకు అవమానించారని నిలదీశారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు సోనియా గాంధీ సూపర్ పవర్‌గా వ్యవహరించడం, పీఎంను రబ్బను స్టాంప్‌గా తయారుచేయడం నిజం కాదా? అని ప్రశ్నించారు.



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
ఋగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆






## నూతన సంవత్సర వేడుకలు
# సంతోషంగా నిర్వహించుకుందాం

**- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతాం - మెట్ పల్లి డిఎస్పీ ఏ .రాములు**
**- ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**
**- నూతన సంవత్సర వేడుకలు రాత్రి 12:30 వరకు ముగింపు చేసుకోవాలి**

మెట్ పల్లి : ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజా కలం) కోరుట్ల మెట్ పల్లి సబ్ డివిజన్ పరిదిలో గల ప్రజలందరు సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని డిఎస్పీ ఏ .రాములు ప్రజలకు సూచించారు. ఇట్టి సందర్భంగా సోమవారం రోజు మెట్ పల్లి సబ్ డివిజన్ ఆపిసులో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ పాత్రికేయుల సమావేశం నిర్వహించినారు. ఇట్టి సమావేశం లో డిఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మెట్ పల్లి , కోరుట్ల, ఇబ్రహింపట్నం, మల్లాపూర్ మేడిపల్లి, కతలపూర్ మండలాల పరదిలోని పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బృందాలతో పటిష్ట బందోబస్త్ మధ్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.





**పోలీసుల సూచనలు నిబంధనలు....**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

రోడ్లపై గుంపులుగా రావద్దు, రోడ్లపైన కేక్ కటింగ్ చేయవద్దు.

ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా నినాదాలు ఇవ్వకూడదు.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.

టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.

ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.

బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.

రౌడి షిటర్లు, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగినది.

ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.

పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని డిఎస్పీ ఏ రాములు ప్రజలకు సూచించారు.

## అక్రమ పట్టాను రద్దుచేసి
# నా భూమి నాకు ఇప్పించండి

**- బాధిత రైతు ఇనుగాల రాములు ఆవేదన**



కాల్వశ్రీరాంపూర్,డిసెంబర్ 30:(ప్రజాకలం ప్రతినిధి)గత 10 సంవత్సరాల క్రితం తనకు అమ్మిన భూమిని యజమాని వేనిశెట్టి రమేష్ ఇతరులకు అక్రమంగా పట్టా చేశారని తన భూమిని తనకే ఇప్పించాలని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఇనుగాల రాములు విలేకరులతో మొరపెట్టుకున్నాడు.సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఇనుగాల రాములు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఇనుగాల రాములు గత పది సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన వేనిశెట్టి రమేష్ వద్ద సర్వే నంబర్ 169/ABC,167/A,A/1 సర్వే నంబర్ లో 3.36 గుంటలు భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు.అప్పటినుండి ఇప్పటివరకు ఎన్ని మార్లు యజమాని వేనిశెట్టి రమేష్ వద్దకు వెళ్లిన ఇప్పటివరకు తన పేరు మీద పట్టా చేయలేదని రాములు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల వేరే వారి పేరు మీద పట్టా చేయడానికి యజమాని రమేష్ స్లాట్ బుక్ చేయగా ఆట్టి స్లాట్ ను రద్దు చేయాలని కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ తో పాటు కలెక్టర్ వద్దకు వెళ్లి స్లాట్ ను క్యాన్సల్ చేయాలని వినతి పత్రం అందించానని తెలిపాడు.మోకాపై మీరే ఉన్నారు కాబట్టి మీకే చెందుతుందని అధికారులు తెలిపినట్లు రాములు తెలిపారు.కానీ ఇటీవల వేరే వారి పేరు మీద యజమాని వెనిశెట్టి రమేష్ 2 ఎకరాల 9 గుంటలు అక్రమంగా పట్టా చేసినట్లు రాములు తెలిపాడు.దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులను కలవగా జిల్లా అధికారులని కలవాలని దీనిపై మాకు తెలియదని తోచిపుచ్చుతున్నారని బాధితుడు రాములు ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే అక్రమ పట్ట రద్దుచేసి తనపై పట్టా చేయాలని పత్రిక ముఖంగా రాములు వేడుకున్నాడు.ఈ సమావేశంలో నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్,అంబేద్కర్ మండల సంఘం అధ్యక్షులు పాల రాజేశం, నాయకులు ఇనుగాల రాజయ్య,శనిగరపు రామస్వామి,పాల శంకర్,పాల మధునయ్య, సతీష్,శంకర్,సారయ్య తదితరులు ఉన్నారు.

## కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా
# ఖని సబ్ డివిజన్ ప్రజలకు సూచనలు..

**- నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు**
**- మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు - గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్**

గోదావరిఖని, డిసెంబర్ 30:
(ప్రజా కలం ప్రతినిధి)

డిసెంబర్ 31 రాత్రి కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ ప్రజలకు సూచనలు, హెచ్చరికలు చేస్తూ గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. గోదావరిఖని సబ్ డివిజన్ ప్రదేశాలలో డి.జె.లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదని, మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనములు నడపకూడదని, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుననీ పేర్కొన్నారు. ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు, గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదని, హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు అని ఆయన అన్నారు. డిసెంబర్ 31వ తేదీన సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పెట్రోలింగ్, విసబుల్ పోలిసింగ్, వాహనాల తనిఖీ లు, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా ఉంటుందని, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హెూరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనీ, ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడుననీ తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడుతుందని, తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా గోదావరిఖని ఏసీపీ హెచ్చరించారు.





## పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**- వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**



జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్ల ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఎస్పీ ప్రారంభించారు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మధరావు, గీత, మల్లేశం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖని 2 టౌన్, మంథని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల కు నమ్మకం, భరోసా కల్పించాలి**
**- పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**





గోదావరిఖని, డిసెంబర్ 30 : (ప్రజా కలం ప్రతినిధి)

వార్షిక తనీఖీల్లో భాగంగా గోదావరి ఖని 2 టౌన్, మంథని పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ సోమవారం తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు ను, రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆన్లైన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ సిబ్బంది, అధికారులను అడిగి తెలుసు కున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు గురించి, సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్,రౌడీ షీటర్స్ వివరాలు,నమోదు అయినా కేసుల వివరాలు,ఎన్ని కేసులు డిటెక్టివ్ చేశారని సిపి ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసు కున్నారు. వచ్చే నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణ కి ప్లాన్ ఆఫ్ యాక్షన్, ముందస్తు ప్రణాళిక గురించి అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో మాట్లాడి ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకురావాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు. నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారితో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ కి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసు కొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం,అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సీఐ బి. రాజు, మంథని ఎస్ఐ రమేష్, లింగమూర్తి ఉన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజా కలం)కొత్త సంవత్సరం-2025 వేడుకలను నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు గారు మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సర వేడుకలు తమ ఇళ్లలోనే కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి సంతోషంగా వేడుకలను జరుపుకోవాలని కోరారు. యువత మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు నడపవద్దని , ఈ కొత్త సంవత్సరం నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా కలిసి రావాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా ప్రజలు పోలీసులకు, పోలీసులు ప్రజలకు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రజాకలం
మంగళవారం, డిసెంబర్ 31, 2024

# తుది తీర్పు

జగన్మోహన్‌రెడ్డి తన అయిదేళ్ల పరిపాలన కాలంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా అటకెక్కించడమే కాకుండా అంతర్రాష్ట్ర జల వివాదాలను జటిలం చేసి వెళ్లారు. అటు కర్ణాటక ఇటు తెలంగాణతో నెలకొన్న పరిష్కారం కాని వివాదాలు దురదృష్టం కొద్దీ కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమనే చుట్టుముడుతున్నాయి. ప్రస్తుతం విచారణ జరుపుతున్న కృష్ణ ట్రిబ్యునల్‌లో సమర్ధవంతంగా వాదించేందుకు, అనువైన చర్యలు చేపట్టేందుకు తోడు అంతర్రాష్ట్ర జల వివాదాంశాలపై ఉన్నత స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించడం ఎంతైనా అవసరం. తుంగభద్ర జలాశయం పూడికతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి పోయిందని కర్ణాటక ప్రభుత్వం ఎగువ భాగంలో వరసబెట్టి రిజర్వాయర్లు నిర్మాణానికి తలపడుతోంది. తుంగభద్ర జలాశయంలో పూడిక ఏర్పడి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం వాస్తవమైనా దానివల్ల ఒక్క కర్ణాటకే కాకుండా ఆంధ్రప్రదేశ్ వాటాలో కూడా కోత పడుతోంది. ఆంధ్రప్రదేశ్ వాటా 72 టీఎంసీలకు గాను 40 టీఎంసీలు కూడా రావడం లేదు. జగన్ హయాంలోనే 2022లో 29 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కావడమే కాకుండా, జాతీయ హెూదా కూడా లభ్యమైంది. అప్పర్ భద్ర నిర్మాణానికి వ్యతిరేకంగా అప్పట్లో రాయలసీమలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. కాని ముఖ్యమంత్రిగా జగన్ నిమ్మకు నీరెత్తినట్లు ఉండి పోయారు. కాగా 2020లోనే గంగావతి తాలూకాలో నావళి వద్ద 31 టీఎంసీలతో మరొక ప్రాజెక్టు తెరమీదకు వచ్చింది. ఈ ప్రాజెక్టు కూడా తుంగభద్ర జలాశయం నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందనే పేరుతోనే ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను ఇటీవల జరిగిన తుంగభద్ర బోర్డు సమావేశంలో కర్ణాటక ప్రవేశపెట్టి ఆమోదించమని కోరింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎగువ సమాంతర కాలువకు ఆమోదం కోరినట్లు వార్తలు వచ్చాయి. నావళి ప్రాజెక్టు కూడా నిర్మిస్తే తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో 60 టీఎంసీల సామర్థ్యంతో కర్ణాటక రెండు రిజర్వాయర్లను అదనంగా నిర్మించుకొంటుంది. అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఉన్న కేసు ఇప్పుడు విచారణకు వచ్చింది. ఈ కేసు విచారణ సందర్భంగా సమర్థవంతంగా వాదించేందుకు అనుభవమున్న లాయర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించవలసి ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎగువ సమాంతర కాలువ వరద జలాల ఆధారంగా కోరబడినా ప్రయోజనం లేదు. కర్ణాటక పైభాగం నుంచి వచ్చే వరద కిందకు రాకుండా ఆ రాష్ట్రం రిజర్వాయర్లు నింపుకొంటుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నావళి ప్రాజెక్టును గట్టిగా వ్యతిరేకించాలి. చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న సాగునీటి రంగ సమీక్ష సమావేశాల్లో ఇంజనీరింగ్ అధికారులు అంతర్రాష్ట్ర జల వివాదాల్లో ముమ్ముందు వచ్చే ఇబ్బందులను వివరంగా నివేదించవలసి ఉంది. జగన్ నిర్వాకంతో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. కృష్ణ నదీ జలాల వినియోగ చరిత్ర తిరగేస్తే కృష్ణ నదీ పరీవాహక ప్రాంతంలో ఏ రాష్ట్రమూ నదీ జలాలను వినియోగించని రోజుల్లో 1895%-%1928 సంవత్సరాల్లోనే ప్రప్రథమంగా రాయలసీమలోని కేసీ కెనాల్ రైతులు తమ పొలాలకు తుంగభద్ర నీళ్లు పారించారు. అంతటి చరిత్ర గల కేసీ కెనాల్‌కు కృష్ణ జలాలు ఉపయోగించకూడదని, తిరిగి పంపిణీకి కొత్త ట్రిబ్యునల్ కావాలని తెలంగాణ డిమాండ్ చేస్తే, 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో జగన్ మూగనోము పట్టారు. 2020 సెప్టెంబర్‌లో కేంద్ర మంత్రి షెకావత్ అధ్యక్షతన జరిగిన అదే అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో గోదావరి జలాల్లో కూడా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వాటా తేల్చేందుకు కొత్త ట్రిబ్యునల్ నియామకంపై తీర్మానం చేశారు. కాని తర్వాత కాలంలో గోదావరి జలాలపై ట్రిబ్యునల్ గురించి జగన్ ఏ మాత్రం పట్టించుకోలేదు. ఈ అంశంలో తెలంగాణ అడ్డగోలుగా వాదిస్తోంది. గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 1480 టీఎంసీల్లో తమ వాటా 957.85 టీఎంసీలని, ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 530 టీఎంసీలేనని తెగేసి చెబుతోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టిగా ప్రయత్నం చేస్తే కేంద్ర ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కూడా వేసే అవకాశం ఉంది. కాని కూటమి ప్రభుత్వం గోదావరి జలాలు వాటా తేల్చేందుకు కొత్త ట్రిబ్యునల్ కోరడం లేదు. ఈ విషయంలో ట్రిబ్యునల్ ఆవశ్యకతను ఇంజనీరింగ్ అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లవలసి ఉంది. వీటన్నింటికీ మించి వేసవిలో గొంతెండిపోయే రాయలసీమకు కనీసం తాగునీటిని కూడా ఉంచకుండా తెలంగాణ విద్యుదుత్పత్తి చేస్తూ శ్రీశైలం జలాశయాన్ని ఖాళీ చేసింది. ఈ ఏడాది వరద ముంచెత్తి 1600 టీఎంసీలు శ్రీశైలం జలాశయం చేరాయి. గేట్లు మూడుమార్లు ఎత్తి వందలాది టీఎంసీలు కిందకు వదిలారు. జలాశయం నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలకు గాను డిసెంబర్ 22వ తేదీకి కేవలం 114.24 టీఎంసీలు మాత్రమే రిజర్వాయర్‌లో ఉన్నాయి. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు తెలంగాణ మొండిగా విద్యుదుత్పత్తి చేస్తూ రోజూ 35వేల క్యూసెక్కులు కిందకు వదిలేసింది. ఈ రోజుకు 33,285 క్యూసెక్కులు విడుదల అవుతున్నాయి. కృష్ణ యాజమాన్య బోర్డు పోస్టాఫీసు మాదిరిగా వ్యవహరిస్తోంది. విషాదమేమంటే మొన్న జూలై నుంచి నవంబర్ ఆఖరు వరకు కృష్ణ బ్యారేజీ నుంచి 845 టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి. ఈ నేపథ్యంలో వేసవిలో తాగునీటికి కటకటలాడవలసి వస్తే రాయలసీమ ప్రజల మనోభావాలు ఎలా ఉంటాయో ఎవరైనా ఊహించగలరు. మరోవైపు ఏకపక్షంగా టీడీపీకి పట్టం గట్టిన ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా ప్రజలు వంశధార, నాగావళి నదుల అనుసంధానికి ఎదురుచూస్తున్నారు. జగన్ ఈ అనుసంధానం విషయంలో కూడా మోయలేని భారం పెట్టి పోయారు. జగన్ హయాంలో 2021లోనే వంశధార ట్రిబ్యునల్... ఆంధ్రప్రదేశ్ నేరడి వద్ద బ్యారేజీ నిర్మించుకొని, కాట్రగడ వద్ద సైడ్‌వేర్ నిర్మించుకోవచ్చని తుది తీర్పు ఇచ్చింది. 2017లో ముసాయిదా తీర్పు వచ్చాక 2019లో ఒడిషా సుప్రీంకోర్టు కెక్కినందున ట్రిబ్యునల్ తీర్పును కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ చేయలేదు. జగన్ తన అయిదేళ్ల కాలంలో ఒడిషాతో సంప్రదింపులు జరపలేదు. ఇప్పుడు ఒడిషాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని ఒడిషా ముఖ్యమంత్రితో సంప్రతింపులు జరిపితే తప్పకుండా అంగీకరించవచ్చు. వాస్తవంలో వంశధార జలాలను కూడా ఒడిషా ఉపయోగించుకోవడం లేదు. కాట్రగడ వద్ద సైడ్‌వేర్ నిర్మాణంతో ఒడిషా భూభాగంలో కేవలం 106 ఎకరాలు మాత్రమే ముంపు ఉంటుంది. ఏటా వంద టీఎంసీలకు లోపు నీళ్లు సముద్రం పాలౌతున్నాయి. కాట్రగడ వద్ద సైడ్‌వేర్ నిర్మాణం జరిగితే కేవలం 40 కోట్ల రూపాయల వ్యయంతోనే 35 కిలోమీటర్ల వరద కాలువ వయా హీర మండలం జలాశయం ద్వారా నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్టకు నీళ్లు చేరుతాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 19.5 టీఎంసీలు సామర్థ్యంతో హీర మండలం జలాశయం నిర్మాణం జరిగి ఉంది. కాని జగన్ ఆ పని చేపట్టకుండా వంశధారపై గతంలో నిర్మించిన గొట్టా బ్యారేజీ పాండ్ నుంచి 185 కోట్ల రూపాయల వ్యయంతో ఎత్తిపోతల పథకం పనులకు సిద్ధమయ్యారు. ఈ ఎత్తిపోతలు ఏ మాత్రం ఆచరణ యోగ్యం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని ముమ్ముందు జటిలం కాకుండా అంతర్రాష్ట్ర జల వివాదాలు సంప్రదింపులతో పరిష్కరించవలసి ఉంది.

## మెట్పల్లికి అంబులెన్స్ మంజూరు




మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్30 (ప్రజా కలం)మెట్ పల్లి పట్టణానికి నూతన అంబులెన్స్ మంజూరు కావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు సందర్శించి అంబులెన్స్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత అంబులెన్స్ ప్రభుత్వం తీసుకొని నూతనంగా మెట్ పల్లికి అంబులెన్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమని ఇది పేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా
# రాజీనామా చేయాలి
### - అఖిలపక్షల నాయకులు



రుద్రంగి, డిసెంబర్ 30, (ప్రజాకలం ప్రతినిధి)


కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాఖ్యలపై చేయడంపై రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యురాలు విమలక్క ఆధ్వర్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి అమిత్ షా డా. బిఆర్ అంబేద్కర్ ను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగా అమిత్ షా పార్లమెంట్లో కూర్చున్నారని, మంత్రి పదవి అనుభవిస్తున్నారని, అది మర్చిపోయి ఇలా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే అతని పేరు స్మరించుకుంటారు. దానికి బదులు ఏదో ఒక హిందూ దేవుని స్మరించుకుంటే నీకు ఏడు జన్మల స్వర్గం దక్కుతుంది అనటం సిగ్గుచేటని, అలాగే మాటిమాటికి వీళ్ళకి అంబేద్కర్ పేరు ఎత్తి ఎగతాలి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని మండిపడ్డారు. వెంటనే అమిత్ షా ను మంత్రి పదవి నుండి తొలగించాలని అలాగే దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి మనువాద మతోన్మాద సిద్ధాంతానికి ఈ వాఖ్యలు నిలువెత్తు నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఇప్ప మహేష్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, దయ్యాల ఉదయ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4న జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష




పెద్దపల్లి,డిసెంబర్ 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో జనవరి 4న పెద్దపల్లి జిల్లా స్థాయి సోషల్ ఫోరం టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి ఆగయ్య తెలిపారు.సోమవారం పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల్లో మండల స్థాయిలో సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి తీసుకురావడం జరుగుతుందని,సమాజంలో సాంఘిక శాస్త్రం యొక్క పాత్రను దాని యొక్క పరిధిని విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం జిల్లా సోషల్ అధ్యక్షులు మార రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుపైన కుతుహాలాన్ని పెంచడం,సామాజిక అంశాలను తెలుసుకునే విధంగా ప్రోత్సహించడం,ప్రధానమైన ఉద్దేశమని,నేటి పోటీ పరీక్షల్లో పోటీని తెలుసుకునే విధంగా పరీక్ష నిర్వహణ ఉంటుందని,ఇవన్నీ కూడా విద్యార్థుల్లో సాంఘిక శాస్త్రం పట్ల అభిరుచిని పెంచే అవకాశం కలుగుతుంది అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అరుణ పాల్గొని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందం సాంఘిక శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లింగం శ్రీనివాస్,రాజయ్య,రాంచంద్రం,లక్ష్మారెడ్డి రెడ్డి,శ్రీని వాస్,శ్రీకర్ విజయ లక్ష్మి,సీమ బేగం,జితేందర్,తదితరులు పాల్గొన్నారు

## ఆలయానికి నష్టం జరగకుండా
# రోడ్డు విస్తరణ పనులు చేయాలి
### - జిల్లా కలెక్టరుకు విశ్వహిందూ పరిషత్ నేతల వినతి




పెద్దపల్లి,డిసెంబర్30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాకేంద్రంలోని పురాతన శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి నష్టం వాటిల్లకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పెద్దపల్లి మునిసిపల్ పరిధి పైడబాజారులో గల పురాతన కట్టడం దేవుడికి ఎదురుగా ఉన్న శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయాన్ని మార్వాడి సమాజానికి చెందిన భక్తులు అభివృద్ది చేస్తున్నారని తెలిపారు. 20దశాబ్దాల క్రితం నుండి స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తున్నారని,కోరిన కోర్కెల తీర్చే స్వామిగా భక్తులు ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రాకారాన్ని జైనమందిరం ఆకారంలో అత్యద్భుతంగా నిర్మిస్తున్నారన్న ఆయన ఆలయ ప్రాకారం పెద్దపల్లి జిల్లాకే తలమానికం కానుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అయితే, ప్రభుత్వం చేపట్టిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఈ ఆలయ నిర్మాణం కొంతమేర కొలతల పరిధిలోకి వస్తున్నదని, ఆలయ నిర్మాణానికి ఇబ్బంది కలగకుండా రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని లేఖలో సత్యం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ పెద్దపల్లి జిల్లా సహసంయోజక్ జుంజుపల్లి దిలీప్,నగర సంయోజక్ బొల్లవేన మణిదీప్,నగర సహసంయోజక్ సాయి,శ్రీరామ్, వంశీ,సిద్దు,మహేష్, సునీల్,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప శరణుగోషతో మారుమోగిన పెద్దాపురం
### - బీజేపీ నేత సురేష్ రెడ్డి ఆద్వర్యంలో పడిపూజ
### - పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప మాలధారులు, భక్తులు





పెద్దపల్లి,డిసెంబర్30:(ప్రజాకలం జిల్లాప్రతినిది)

శరణం..శరణం..అయ్యప్ప..స్వామియే శరణం..అంటూ అయ్యప్ప భక్తుల భజనలు,కీర్తనలు, గీతాలాపనలు శబరిగిరీషుని నామస్మరణతో జూలపల్లి మండలం పెద్దాపురం గ్రామం మారుమోగింది.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఫాంహౌజులో సోమవారం అయ్యప్ప మాలదారులు పడిపూజ,బిక్ష కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా అరటి మొక్కలతో వేసిన మండపం దేదీప్యమానంగా అక్కడికి వచ్చిన భక్తులను కనువిందు చేసింది.భారీగా తరలివచ్చిన అయ్యప్ప మాలధారులు స్వామిని కీర్తిస్తూ భజనలు చేశారు.18మెట్లకు అభిషేకం, మంగళహారతులు ఇచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం సురేష్ రెడ్డి మట్లాడుతూ ఎన్నో జన్మల అదృష్టం చేసుకుంటే తప్ప అయ్యప్పస్వామి పూజకు నోచుకోవడం జరుగదని,అలాంటి గొప్ప వరాన్ని స్వామివారు తనకు ప్రసాదించారని ఆనందం వ్యక్తం చేశారు.అయ్యప్ప నామస్మరణ చేస్తే సర్వ పాపాలు,దుఃఖాలు దూరమవుతాయిని అభిప్రాయం వ్యక్తం చేసిన ఆయన ప్రతీ మనిషికి ఆధ్యాత్మికతను మించిన ప్రశాంతత ఎందులోను దొరకదని అన్నారు. అనంతరం మాలధారులకు బిక్ష కార్యక్రమం కొనసాగించారు.ఈ వేడుకల్లో జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, కులసంఘాల నేతలు,పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా సేఫ్టీ జిల్లా అధికారులు జిల్లా ఎస్పీ తో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల డిసెంబర్ 30( ప్రజా కలం జిల్లా ప్రతినిధి ):

సోమవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్ సేఫ్టీ ఆర్అండ్ బి,రవాణా,ఎన్ హెచ్ 63, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా సేఫ్టీ చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్పాట్ లను గుర్తించి సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే జిల్లాలో రోడ్డు ప్రమాదం నివారణ చర్యలు తీసుకొని ప్రమాదాలను తగ్గించాలని తెలిపారు. హైవే రోడ్లలో గాని ఆర్ అండ్ బి రోడ్డు లో ప్రమాదాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్డు గుంతలను బావులను పూర్తిస్థాయిలో పూడ్చాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో టౌన్ లో స్ట్రీట్ లైట్లు సీసీ టీవీ కెమెరాలను స్పాట్లను గుర్తించి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టరు, బి ఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్,ఆర్ %ు%బి అధికారులు ,రవాణా, మున్సిపల్ కమిషనర్ అధికారులు తదిరులు ,పాల్గొన్నారు.

## నేడు సూరారం గ్రామం లో పౌరహక్కుల దినోత్సవం సమావేశం

ఎండపల్లి, డిసెంబర్ 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని సూరారం గ్రామం లో మంగళవారం రోజున మధ్యాహ్నం షెడ్యూల్ కులాల వాడలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించబడు




తుందని ఎండపల్లి తహశీల్దార్ కడార్ల రవికాంత్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ అధికారిక ఆదేశాల మేరకు షెడ్యూల్ కులములు, తెగల వారిపై అంటరానితనం నిర్మూలనకై మండల స్థాయి అధికారులు అందరు ప్రతి మాసము చివరి రోజున నిర్దేశించిన గ్రామం ను సందర్శించాల్సి ఉంటుందని కడార్ల రవికాంత్ తెలిపారు.

## రోడ్డుపైకి డ్రైనేజీ మురికి నీరు
### ఇబ్బందిపడుతున్న స్థానికులు - పట్టించుకోని అధికారులు



రుద్రంగి, డిసెంబర్ 30, (ప్రజాకలం ప్రతినిధి) గత పదిహేను రోజుల క్రితం పడిన వర్షానికి ప్రదాన రహదారి పక్కనున్న డ్రైనేజీ మట్టితో కూడుకపోగా పై నుండి వచ్చే మురికి నీరు రోడ్డుపైకి చేరి కంపుకొడుతున్న అధికారులు పటేటించుకోవడంలేదు. మురికి నీరు వల్ల దుర్వాసన వెదజల్లడంతో స్థానికులు, దుకాణ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి నీరు నిలిచి ఉండడంతో దోమలకు ఆవాసంగా మారుతోంది. దీంతో ఏం రోగాలు వస్తాయోనని స్థానికులు వణికిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రోడ్డు పై పారుతున్న మురుగు నీరు రాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని స్థానికులు, దుకాణ యదమానులు కోరుతున్నారు.

## మృతికి కారణమైన వ్యక్తులపై కేసు.. రిమాండ్
### - మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజా కలం)అడవి పందుల నుండి పంటలను కాపాడేందుకు విద్యుత్ తీగలను అమర్చగా, వాటి వల్ల విద్యుత్ఘాతానికి గురై ఒకరు మృతి చెందగా ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 21 న రాత్రి రాజేశ్వరరావు పేట గ్రామ శివారులోని మామిడి తోటలో అడవి పందులు రాకుండా ఉండడానికి మామిడి తోట పక్కన ఉన్న పొలం యజమాని బైరి లక్ష్మీ నరసయ్య అనే వ్యక్తి తన పోలంలోనికి అడవి పందులు రాకుండా అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులతో కరెంటు పెట్టించి ఉంచాగా అందులోని ఒక వ్యక్తి కరెంటు షాక్ కు గురై మరణించాడు.ఈ విషయాన్ని బైరి నరసయ్య ఎవరికి తెలియకుండా ప్రయత్నం చేయగా బైరి నరసయ్య కరెంట్ షాక్ పెట్టినదని గ్రామంలో కొంతమంది వ్యక్తుల ద్వారా సమాచారం అందిందని తెలిపారు. దీంతో బైరి నరసయ్యను, కరెంటు షాక్ కు గురై మరణించిన వ్యక్తి నవీన్ తో పాటు ఉన్న జంగిటి పెద్ద నరసయ్య ఇద్దరు కలిసి మాట్లాడుకుంటుండగా, సమాచారం తెలుసుకొని బైరి లక్ష్మీ నరసయ్యను విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారని పేర్కొన్నారు. కరెంటు షాక్ కు వాడిన కరెంటు వైర్ ను, ఉపయోగించిన రెండు మోటారు సైకిళ్లను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి బైరి లక్ష్మీనరసయ్య, జంగిటి పెద్ద నరసయ్యను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఎవరైనా పంటలను కాపాడుకునేందుకు విద్యుత్ కంచెలను ఏర్పాటు చేస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.

## స్నేహాలయా కిట్టి పార్టీ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

మెట్ పల్లి :ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజా కలం) పట్టణంలోని బండారి గోపి హరీష దంపతుల నివాసంలో జరిగిన కిట్టి పార్టీ వేడుకలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ దంపతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు నవీన్ కుమార్, చైతన్య నగర్ అధ్యక్షులుగా ఎన్నికైన బండారి గోపికృష్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల వేణు సంధ్య మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, బండారి రేవతి, మంజుల, అనంతుల స్మిత, బండారి పావని పాల్గొన్నారు.



### నూతన సంవత్సర వేడుకలను

## ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎండపల్లి, డిసెంబర్ 30 : (ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక బృందాల తో వెల్గటూర్ మరియు ఎండపల్లి మండలాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం



జరుగుతుంది. డిసెంబర్ 31 న నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే సమయం లో యువత నిర్దేశించిన సమయపాలన పాటించాలని మద్యం మత్తులో వాహనాలు నడిపిన త్రిబుల్ రైడింగ్ చేసిన టపాసులు పేల్చడం, డీజే పెట్టడం లాంటి కార్యక్రమాలు చేస్తే చట్ట రిత్యా చర్య తీసుకోవడం జరుగును. మైనర్లు బండి డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుంది తల్లిదండ్రులు తమ పిల్లలపై ఈ సందర్భంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుచు న్నట్లు వైన్ షాపులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూసివేయాలి. చదువుకునే విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే కేసులు పాలు కావడమే కాకుండా వారి భవిష్యత్తు ఇబ్బంది అవుతుంది. వెల్గటూర్, ఎండపల్లి మండలాల గ్రామస్తులందరికీ వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమాసాగర్ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## యాచకురాలికి మున్సిపల్ సిబ్బంది చే అంత్యక్రియలు



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజా కలం)గత ఎనిమిది సంవత్సరాల నుండి మెట్ పల్లి లో నాగులపేట కు చెందిన రజిత (30) అనే యువతి బిక్షటన చేస్తూ జీవనం సాగిస్తుండేది. చెన్నకేశవ ఆలయ ఎదురుగా ఉన్న కోనేరులో చనిపోయి ఉండటాన్ని ప్రజలు గమనించి పోలీస్ వారికి సమాచారం అందించారు. దీనితో ఎస్సై కిరణ్ కుమార్ సూచన మేరకు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బందితో దహన సంస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, ఏఎస్సై అన్వర్ బేగ్, డాక్టర్ ప్రతాప్, పొట్ట ప్రేమ్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

### పాత కక్షలు నేపథ్యంలో హత్య నిందితునికి

## జీవిత ఖైదు, 5000 /- రూపాయల జరిమాన

జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 29 (ప్రజాకలం ప్రతినిధి) : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లపాటి రాజేశ్వర్ అదే గ్రామానికి చెందిన బెల్లాల పల్లె పోశెట్టీ కి మద్యలో పాత కక్షలు ఉండేవి. విటిని మనుసులో పెట్టుకొని బార్లపాటి రాజేశ్వర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితుడు ఆయన పల్లె పోశెట్టీ ఒంటరిగా ఉన్న బార్లపాటి రాజేశ్వర్ ను గమనించిన తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన బార్లపాటి రాజేశ్వర్ మెట్ పల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. మృతుని బార్య పద్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిదితుడు అయన బెల్లాల పల్లె పోశెట్టీ ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి నీలమ జిల్లా జడ్జి నిదితుని కు జీవిత ఖైదు పాటు 5000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్.ఐ వెంకట్ రావు మరియు కోర్టు కానిస్టేబుల్ రంజిత్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్సీ కవిత

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్30(ప్రజా కలం) నందిపేట్ మండలానికి చెందిన సిహెచ్ కొండూరు గ్రామంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్మించిన ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గత జూన్ నెలలో జరిగిన ఆలయ వార్షికోత్సవంలో బీ అర్ ఎస్ నాయకులు పుల్ల జగన్ గౌడ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయగా, అక్రమ అరెస్టు లను ఛేదించి కడిగిన ఆణిముత్యం లాగ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమ కొరకు ప్రజా క్షేత్రంలోకి తిరిగి రావాలని మొక్కు కోవడం జరిగింది, కాగా నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల జగన్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు మరియు నాయకులు డాకురి వెంకటేశ్, మల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి,డిసెంబర్ 30:(ప్రజాకలం ప్రతినిధి)ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన టి రమాదేవి జూలపల్లి మండలం వడ్కాపురం గ్రామంలోని తమ తండ్రి భూములు కబ్జాకు గురయ్యాయని, వీటి విషయమై మండల ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న పాస్ పుస్తకం రాలేదని,తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జూలపల్లి తాసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని మండలం అడవి నాగ పల్లి గ్రామానికి చెందిన తోటపల్లి గుట్టయ్య తన తండ్రి పంట పొలాల కాసరి ఉద్యోగం వారసత్వంగా తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అర్హతలను పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగిరి మండలం జల్లారం గ్రామానికి చెందిన లివ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ ఎన్.జి.ఓ భవన నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ ఈ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

### ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

పెద్దపల్లి,డిసెంబర్ 30:(ప్రజాకలం ప్రతినిధి)జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్హా కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్హాకోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోహాతన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు ధీరజ్ రావు కు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. రామగుండం నగరానికి చెందిన ధీరజ్ రావు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 43 వేల 300 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని



రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈహాకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్ము రోజు శ్రీనివాస్,పేట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్,డి రమేష్ ,ధీరజ్ రావు తల్లిదండ్రులు,తదితరులు పాల్గోన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 30 (ప్రజా కలం) పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మెట్ పల్లి మండలం, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన సుమారు 30 మంది రౌడీషీటర్లతో సిఐ నిరంజన్ రెడ్డి, మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, మల్లాపూర్ ఎస్సై రాజులు కలిసి రౌడీషీటర్లతో డిసెంబర్ 31 వ తేదీన ఎవరైనా త్రాగి రోడ్లపై తిరిగిన, రోడ్లపై కేకులు కట్ చేయడం, బాణసంచా లు పేల్చడం చేసినట్లయితే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. వారిపై ఇప్పటికే రౌడీషీటర్లుగా పేర్లు నమోదు చేయడం వలన వారు ఇకనుండి ఏదైనా గొడవలో పాల్గొన్నట్లయితే వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇక నుండి వారు మంచి ప్రవర్తన కలిగి ఉన్నట్లయితే వారిని గమనించి వారిపై ఉన్న రౌడీ షీటర్ లను తొలగించడానికి పై అధికారులకు సిఫారస్ చేస్తామని వెల్లడించారు. ఇకనైనా వారిలో మార్పు వస్తుందని 2025 సంవత్సరం నుండి మంచి ప్రవర్తనతో కలిగి ఉంటారని అలా ఉన్నట్లయితే వారిపై ఉన్న రౌడీ షీట్ ను తీసివేయడం కొరకు ప్రయత్నిస్తామన్నారు. ముఖ్యంగా గంజాయి ఎవరైనా విక్రయించిన త్రాగిన ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

### గోదావరి నదిపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంలో

## అధికారుల అలసత్వం

### - ఆత్మహత్యలకు ప్రజా ప్రతినిధులే భాధ్యత వహించాలి

### - సిపిఐ నగర కార్యదర్శి కే. కనక రాజ్



గోదావరిఖని, డిసెంబర్ 30: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరి నది పై ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, గోదావరి నది లో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రజా ప్రతినిధులే భాధ్యత వహించాలని సిపిఐ నగర కార్యదర్శి కే.కనక రాజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి నది లో జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సిపిఐ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికిని పాలకులు అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వలన ఆహ్లాదకరంగా ఉన్న గోదావరి నది ఆత్మహత్యలకు నిలయంగా మారిందని కనకరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో నీటిని నిల్వ ఉంచడం వల్ల గోదావరి నది కలుషితంగా మారి ప్రజలు అనేక అవస్థలు పడ్డారని, మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కున్నారని, నిండుకుండలా మారిన గోదావరిలో అనేకమంది దూకి ఆత్మహత్యలకు పాల్పడడం విచారకరమని, మేడిగడ్డ డ్యామ్ నిర్మాణంలో లోపాలు ఉండడం వల్ల స్టోరేజి నీటినంతటిని వదిలివేశారని స్వచ్ఛమైన నీరు వస్తున్నప్పటికిని నీటిమట్టం తగ్గినప్పటికిని ఆత్మహత్యలు మాత్రం ఆగకుండా పెరుగుతున్నాయని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక కర్మాగారాలు ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్, సింగరేణి సంస్థ, రామగుండం నగరపాలక సంస్థ ఎవరు కూడా గోదావరి నదిపై ఫెన్సింగ్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని తెలిపారు. అనేక మంది గోదావరి నది లో దూకి చనిపోయినప్పటికి ప్రజాప్రతినిధులకు గానీ అధికారులకు గానీ చీమకుట్టినట్లైన లేకపోవడం విచారకరమని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో గోదావరి నదిపై పెన్సింగును ఏర్పాటు చేయాలని పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికిని అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ఉంటున్నారని ఇదివిచారకరమని అన్నారు. గోదావరి నదిలో దూకి సత్యనారాయణ అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమని ఇంకా ఎంతమంది చనిపోతే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి పెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని లేని యెడల సిపిఐ పక్షాన పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## అబాకస్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ




సుల్తానాబాద్,డిసెంబర్ 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కరీంనగర్ లో విశ్వం ఎడ్యూటెక్,గామా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి సుమారు 18 మంది విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హజరవ్వగా ఎం.రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి,ఎం.సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ జూనియర్ కేటగిరీలో మొదటి బహుమతి,కే మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతితో పాటు ప్రశంస పత్రం,మరో నలుగురు జి. సంజన,టి.స్మితిక,కృతిక,రితిక ప్రోత్సాహ బహుమతులు సాధించారు. అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత,ఆలోచన విధానం,గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వేదవ్యాస పాఠశాల యాజమాన్యాన్ని అభినందించిన ప్రముఖ టీవీ ఛానల్ డైరెక్టర్




కాల్వశ్రీరాంపూర్,డిసెంబర్ 30:(ప్రజాకలం ప్రతినిధి)మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్ నిర్వహించిన ప్లానిటోరియం నక్షత్రశాల కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు కాల్వ రామచంద్రారెడ్డి కుమారులైన ప్రముఖ టీవీ ఛానల్ డైరెక్టర్ కాల్వ రాజ ప్రసాద్ రెడ్డి,కాల్వ వెంకటేశ్వర్ రెడ్డి లు సోమవారం సందర్శించారు. ఆకాశంలో చీకట్లో మాత్రమే కనబడే నక్షత్రాలను,ఇతర వింతలను పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్లానిటోరియం సెట్ లో చూసిన విద్యార్థుల అనుభవాలను వారు అడిగి తెలుసుకున్నారు. వారి ప్రతిభను,ఉత్సాహాన్ని,అనుభూతిని చూసి ముచ్చట పడ్డారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థులను కార్పోరేట్ స్థాయి పాఠశాలలతో పోటీపడే విధంగా అన్ని అంశాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వేద వ్యాస హై స్కూల్ యాజమాన్యాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి రాజిరెడ్డి,దర్శనాల రాజనర్సు,సాక్షి కోటేష్,చెన్నూరి రాజిరెడ్డి పరునాటి చంద్రారెడ్డి పెద్దంపేట,పాఠశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వర్,దేవామని,డైరెక్టర్ దివాకర్,ప్రిన్సిపల్ సదయ్య,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - డిప్యూటీ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్

### - ఎంపీఓ బైరం కిరణ్



కాల్వశ్రీరాంపూర్,డిసెంబర్ 30:(ప్రజాకలం ప్రతినిధి) చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్,ఎంపీఓ బైరం కిరణ్ లు గ్రామ ప్రజాలకు సూచించారు. మండలంలోని మొట్లపల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్మ జాతుల వారిని కించపరిస్తే చట్ట ప్రకారం శిక్ష పడుతుంది అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లో పట్టించుకోవద్దని అలాగే గ్రామాల్లో ఒకరికోకరు కలిసికట్టుగా జీవనం సాగించాలని గొడవలకు,అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శంకర్,ఎంపీ ఓ బైరం కిరణ్ లతో పాటు పాటు ఆర్ఐ.అజీమ్,గ్రామ కార్యదర్శి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బోలమల్ల కౌసల్య –శంకర్,అనుముల రాంప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని అర్ధనగ్న ప్రదర్శన



పెద్దపల్లి,డిసెంబర్ 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి కలెక్టరేట్ లో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోశిక రాజేశం అర్ధనగ్న ప్రదర్శన చేశారు.పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని ఓదెల మండలానికి చెందిన మడక గ్రామంలో రూ.3 కోట్ల విలువ చేసే పది ఎకరాల ప్రభుత్వ భూమి దురాక్రమణకు గురైందని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు.గతంలో ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో భూమిని కాపాడాలని ఆయన కలెక్టర్ ను ఆదేశించారని,గత ఆగస్టు నెలలో పోలీస్ అధికారులతో వచ్చి రెవెన్యూ అధికారులు సర్వే చేసి భూమికి హద్దులు నిర్ణయించారని,అయినప్పటికీ మళ్లీ భూమి ఆక్రమణకు గురైందని,రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజావాణిలో అధనపు పాలనాధికారి డి.వేణు కు ఫిర్యాదు చేశాడు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికారులను కోరాడు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు


**- కిషన్ రావు పేట గ్రామానికి చెందిన గౌరు అంకిత్**



ఎండపల్లి, డిసెంబర్ 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం లోని కిషన్ రావుపేట గ్రామానికి చెందిన గౌరు అంకిత్ తండ్రి చంద్రయ్య (20) అనే యువకుడు కడు దీనస్థితిలో ఉన్నాడు. 15 సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు మరణించారు వారిది నిరుపేద కుటుంబం రోజు వారి కూలి పని చేస్కుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇంతలో విధి వైపరీత్యం వల్ల గత మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు కాలు విరగగా దాతల సహాయంతో ఆపరేషన్ చేయించుకున్నాడు అతను కోలుకొని కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. కాని గత నాలుగు ఐదు రోజుల క్రితం ఆదే కాలు ఇన్ఫెక్షన్ అయి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో జాయిన్ అయ్యాడు కాని అక్కడి డాక్టర్లు ఆపరేషన్ కు లక్ష యాభై వేల రూపాయలు అవుతుందని తెలిపారు ధవాఖాన ఖర్చులకు లేక ఆర్థిక ఇబ్బంది తో ట్రీట్మెంట్ చేసుకోలేక పోతున్నాడు దాతలు ముందుకోచ్చి ఆర్థిక సహాయం చేయాలని వేడుకుంటున్నాడని ఫోన్ పే గూగుల్ పే 7981319649, 9652373734 ద్వారా ఎవరైనా తనకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నాడని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నట్లు దూరపు బంధువులు తెలిపారు.

## సంతోషం వెల్లివిరిసేలా వేడుకలు జరుపుకోవాలి

**- పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ - నేటి నుంచి ముమ్మరంగా వాహన..డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు**




పెద్దపల్లి,డిసెంబర్ 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఏడాదికి స్వాగతం పలికే సమయంలో జిల్లా కేంద్రంలో అడుగడుగునా పోలీసు నిఘా ఉంటుందని ఏసీపీ గజ్జి కృష్ణ అన్నారు.సోమవారం ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ సంతోషం వెల్లివిరిసేలా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నుంచి వచ్చే ఏడాది జనవరి 1వరకు ముమ్మరంగా పోలీసు తనిఖీలు ఉంటాయని చెప్పారు.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని 31న జరుపుకునే వేడుకల పేరిట మహిళలు,విద్యార్థినులకు ఇబ్బంది కలిగించే విధంగా ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పట్టణంలోని ముఖ్య కూడళ్లలో ముమ్మరంగా వాహనాల తనిఖీల తోపాటు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని ఎవరూ కూడా మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపితే చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏసీపీ తోపాటు సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు ఉన్నారు.

## మధిర మండలం చిలుకూరు,సిరిపురం గ్రామాలలో పలువురిని పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

మధిర డిసెంబర్ 30( ప్రజా కలం న్యూస్) మధిర మండలం చిలుకూరు లో నిడమానూరు శ్రీనివాసరావు అస్వస్థతతో ఉండటం తో వారిని పరామర్శించారు.



అనంతరం సిరిపురం గ్రామం లో నిజామాబాద్ అసిస్టెంట్ కలెక్టర్ సాదినేని కిరణ్ తల్లి ఇటీవల మరణించడం తో వారి చిత్రపటా నికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి,రైతు నాయకులు చావా వేణు బాబు, ఆళ్ల నాగబాబు, టిఆర్ఎస్ యువజన నాయకులు కోన నరేందర్ రెడ్డి,ఉమామహేశ్వర్ రెడ్డి, సత్యం తదితర మండల,గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు హాజరైనారు

## రామగుండం రెవెన్యూ డివిజన్‌గా మార్చాలి

**- ఖనిలో సెంట్రల్ లైబ్రరి ఏర్పాటు చేయాలి - గోదావరి బ్రిడ్జి పై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి**

**- గోదావరిలో దూకిన చనిపోయినవి ఆత్మ హత్యలు కావు రామగుండం నగర పాలక సంస్థ హత్యలు**

**- స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక**

గోదావరిఖని, డిసెంబర్ 30: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నియోజకవర్గ స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక సమావేశం గోలివాడ చంద్రకళ అధ్యక్షతన లో జరిగిన సమావేశం కు ముఖ్యతిధులు గా వచ్చిన అధ్యక్షులు మంచికట్ల దయాకర్ మాట్లాడుతూ.. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని 50 డివిజన్ల ఎక్కడ వేసిన గోంగడి అక్కడ అన్న చందంగా వ్యవహరిస్తున్నారూ తప్ప అభివృద్ధి మీద ద్రుష్టి సారించకుండా కేవలం అవినీతి మత్తులో తులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కనీసం పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన డెడ్ బాడీ ఫ్రీజర్స్ కూడ మరమ్మత్తులు చేయకుండ నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. గోదావరి బ్రిడ్జి పై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనీ అనేక సంవత్సరాలు నుండి పోరాడుతున్న కనీసం పట్టింపు లేకపోవడం సిగ్గు చేటు అని ఆవేదన వ్యక్తం చేసారు.

ఇంటి పన్ను కడుతున్న ప్రజలు ప్రతి ఇంటి నుండి 8% సెస్ క్రింద కడుతున్న ఇంతవరకు ఖనిలో సెంట్రల్ లైబ్రరి ఏర్పాటు చేయక పోవడం శోచనీయం అన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఉన్న దస్తవేజుల కార్యాలయ్యాలు స్థానిక నిరుద్యోగులు అవకాశం కల్పించాలి కాని ఇతర ప్రాంత వలస వాదులకు అవకాశం కల్పించద్దు అన్నారు.

అర్హులైన నిరుపేదలకు నూతన రేషన్ కార్డు అందజేయాలనీ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా కొంతమంది కొన్ని డివిజన్లలో కార్పొరేటర్లు అండదండలతో ఇండ్లు ఇప్పిస్తామని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని



వారి పై కఠిన చర్యలు తిసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో కనీస సౌకర్యాలు కల్పించలేని అస్పత్రి సూపరిడెంట్ ఉన్న లేకున్నా ఒకటేనని కలెక్టర్ ద్రుష్టి సారించి అస్పపత్రిలో, మెడికల్ కాళశాలలో జరుగుతున్న అవకాతవాకలలో పూర్తి బాధ్యత సూపరిడెంట్ ప్రిన్సిపాల్ దే నని వారిని బదిలీ చేయాలన్నారు. అదే రామగుండం రెవిన్యూ డివిజన్ గా కలేక్టర్, మంత్రి, ఏమ్మెల్యే లు ద్రుష్టి సారించి మార్చాలన్నారు. 32వ డివిజన్ కార్పొరేటర్ ఐతే శివ కుమార్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంఘల ఆధ్వర్యంలో ఇక ప్రజలను చైతన్యం చేసే విధంగా ప్రజలకు రావాల్సిన ఉచితంగా పధకాలు అందె విధంగా చైతన్య పరుస్తామని పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఇటీవల మద్దెల దినేష్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దేశ రాజధాని లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు తీసుకున్న సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నసీమ, రమేష్, సుద్దాల అనురాజ్, కొమ్మ చందు యాదవ్, షేంశర్, అరవింద్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ లో 2024 నేరాల నివేదిక

**- గతంలో కంటే ఈ ఏడు నేరాలు తగ్గాయి - సిపి శ్రీనివాస్**



గోదావరిఖని, డిసెంబర్ 39 : (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి కి సంబందించిన వార్షిక నేరాల వివరాలను కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎం శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం రామగుండం కమీషనరేట్ సమావేశ హాలు లో 2024 వార్షిక సంవత్సరంలో జరిగిన నేరాలు పై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితరులు అంశాల పై వివరాలను వెల్లడించారు. మావోయిస్టుల కదలిక లపై డ్రోన్ సర్వే జరిపామని ఎక్కడ నేరాలు జరుగుతాయో డ్రోన్ కదలికలతో తెలుసుకోవడం జరిగిందని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం లో నేరాలు తగ్గుముఖం పట్టాయని అన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్లలో 2023 సంవత్సరంలో జరిగిన మొత్తం నేరాలు 9424 కాగా 2024 సంవత్సరంలో 81 67 నేరాలు జరిగాయని గతంతో పోల్చితే 125 నేరాలు తగ్గాయని తెలిపారు. హత్యలు, ఆత్మహత్య లు, హత్యయత్నాలు, వరకట్న వేధింపులు, దొంగతనాలు, కొట్లాటలు, అత్యాచారాలు, అత్యాచార యత్నాలు, సైబర్ నేరాలు, చీటింగ్, ఫ్యాటల్, మిస్సింగ్ యాక్సిడెంట్స్ కిడ్నాప్ తదితర నేరాల అంశాలపై గత సంవత్సరం ఈ సంవత్సరం తో పోల్చుతూ సుదీర్ఘంగా వివరించారు. 2024 లో జరిగిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చలాన్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, రోడ్ యాక్సిడెంట్, గుడుంబా, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, నకిలీ విత్తనాల అక్రమ రవాణా, హిస్టరీ షీట్స్, లోక్ అదాలత్ కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ నేరాల, ఆపరేషన్ ముస్కాన్, షీ టీమ్స్ అవగాహన కార్యక్రమాలు, పల్లె నిద్ర, ఆపరేషన్ గరుడ, గంజాయి నియంత్రణ చర్యలు, మావోయిస్టు కార్యకలాపాలపై ఆపరేషన్ డ్రోన్ పెట్రోలింగ్, డిడిఆర్ఎస్, వైద్య శిబిరాలు, టాస్క్ ఫోర్స్ తదితర నేరాల పై సిపి శ్రీనివాస్ వార్షిక నేరాల నివేదికను వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో పెద్దపెల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు,ఆర్ ఐ లు దామోదర్, మల్లేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంకల్పం



మధిర డిసెంబర్ 30( ప్రజా కలం న్యూస్)

మధిర మండలం లో మాటూరు గ్రామం సూరంశెట్టి కిషోర్ ప్రజా ప్రభుత్వంలో రైతుకు భరోసా పంచాయతీ ఎన్నికలకు గ్రామ కాంగ్రెస్ నాయకులు సిద్ధం గా ఉండండి మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటికల కృష్ణారావు అధ్యక్షతన క్లస్టర్ ఇన్చార్జులు దారా బాలరాజు, కర్నాటి రామారావు ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ పాల్గొని గ్రామ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క మదిర మండలాన్ని అభివృద్ధిలో పరచటంలో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వందల కోట్ల రూపాయలతో లింకు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు అని అన్నారు, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని అన్నారు, మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి 120 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు వెంటనే అమలు చేసిందన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కార్యచరణ చేపడుతుందన్నారు. భట్టి విక్రమార్క గారి మానసాపుత్రిక అయినటువంటి ఇందిరమ్మ డైరీ పనులను శరవేగంగా ప్రారంభించి మహిళలను మహారాణులను చేయాలని ప్రణాళిక రూపొందించారు అన్నారు దేశంలో ఏ రాష్ట్రాలు చెయ్యని విధంగా తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్ల రూపాయల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు.రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం అనుబంధ రంగాలకు 72,659 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉంది అని పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది అన్నారు. మండలం లోని కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో తిరిగి ప్రజా ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా చూడాలని ఈ సందర్భంగా నాయకులకు దిశా నిర్దేశం చేశారు

ఈ సమావేశంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సైదల్లిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు మాటూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు పుట్టా పుల్లారావు, కొంగల ప్రసాద్ కొంగల భాస్కర్ కోటేశ్వరరావు, శ్రీనివాస్ రాజు వెంకటేశ్వర్లు ఆదినారాయణ రాంబాబు సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు

### తల్లి మందలించినందుకు మనస్థాపంతో

## యువకుడు మృతి

గోదావరిఖని, డిసెంబర్, 30: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని, మార్కండేయ కాలనీ కి చెందిన ముక్క రోహాక్, 16 సం, సోమవారం చీరతో ఉరి వేసుకుని చనిపోయాడని గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్ తెలిపారు. వన్ టౌన్ ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీపిసి సచ్ దేవ్ కాలేజీ లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న రోహాక్ కాలేజీ కి సరిగా వెళ్లడం లేదని, ప్రీ ఫైనల్ ఎగ్జామ్ రాయలేదు అని, ఎప్పుడు బయట తిరుగుతూ రాత్రి కి ఇంటికి వస్తున్నావని, ఆదివారం కూడా ఇంటికి రాత్రి లేటుగా రాగా, రోహాక్ తల్లి అతన్ని ఇలా చేస్తే నీ కెరీర్ ఏం కావాలి, మంచిగా చదువు కోవాలి పద్ధతిగా ఉండాలి అని, నీ పద్ధతి మార్చుకోవాలని మందలించగా, దాంతో



రోహాక్ మనస్తాపం చెంది జీవితం పైన విరక్తి చెంది పెంట హౌస్ పై ఉన్న ఇనుప రాడ్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయినాడు. మృతుని తల్లి రమాదేవి ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన ఆలయ అర్చకులు




గొల్లపెల్లి డిసెంబర్ 30 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలు ముగియడంతో ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు టి రాజేందర్ అధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం సమయంలో మహాన్యాస పూర్విక ఏకాదశ రుద్రాభిషేకం చండీ హవనము పూర్ణహుతి హెూమ కార్యక్రమాలు నిర్వహించారు జాతర ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగడంతో సంతోషం వ్యక్తం చేశారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసు డిపార్ట్ మెంట్ కు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజప్రతినిధులు పాత్రికేయ మిత్రులకు పాల్గొని వియంవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలుతెలిపారు ఆలయ అధికారులు ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ శా%శీ%తయ్య ఈఓ విక్రమ్ గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత..



మల్లాపూర్ డిసెంబర్ 30 ( ప్రజా కలం ప్రతి నిధి) మండలం లోని వెంకట్రావ్ పెట్ గ్రామానికి చెందిన అన్నపు వెంకటేష్ ఇటువల అనారోగ్య కారణాలతో మరణించాడు. ఆన్నపు వెంకటేష్ ది నిరుపేద కుటుంబం కావున వెంకట్రావ్ పెట్ గ్రామానికి చెందిన దాతలు రూ,21,616 బాధిత కుటుంబానికి అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో బైన ప్రశాంత్, బోగే శ్రీనివాస్,తోట శ్రీనివాస్,వేముల నరేష్,బియ్యం సురేష్,దేశాయ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అద్వానంగా తయారైన సిరిపురం మెట్టగూడెం రోడ్డు



మధిర డిసెంబర్ 30 (ప్రజా కలం న్యూస్) మధిర మండలం సిరిపురం వ్యవసాయం పనులకు వెళ్లే రైతుల ఈ గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్న వైనం మండల పరిధిలోని సిరిపురం టూ మిట్టగూడెం వెళ్లే రోడ్ పై భారీ గుంతలు ఈ రోడ్ లో వందల సంఖ్యలో టిప్పర్లు ఓవర్ లోడ్ తో ఇస్తానుసారంగా తిరుగుతుండడంతోఈ రోడ్ లో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కూలీలు బైకులుపై నుంచి ఇలా తరుచు కిందపడి ప్రమాదానికి గురవుతున్నారు. కావున ఇప్పటికైనా స్పందించి ఈ రోడ్డు లో గుంటలను పుడ్చాలని సంబంధిత అధికారులను సిరిపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కమ్యూనిస్టు పార్టీది త్యాగాల చరిత్ర - బద్దం కృష్ణారెడ్డి

**- కమ్యూనిస్టు అమరవీరుల నూతన స్థూపం ఆవిర్భావం**

అనంతగిరి మండలం డిసెంబర్ 30 (ప్రజాకలం) భారత కమ్యూనిస్టు పార్టీది త్యాగాల చరిత్రని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గన్న చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు



మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామంలో జిల్లా కార్య వర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిస్టు అమర వీరుల స్మారక స్థూపాన్ని సోమ వారం వారు ముఖ్య అతిథు లుగా హాజరై ఆవిర్భవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నే వాడికి భూమి అనే నినాదంతో 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన సీపీఐ అనేక యోధుల త్యాగాలతో అంచె లంచెలుగా ఎదిగిందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి,ఆదరణ పొందుతుందన్నారు.తెలంగాణలో 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర పార్టీదని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి,అనంతగిరి మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్

డిసెంబర్ 30, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి )

సోమవారం పర్వతగిరి మండలంలోని చెరువుకొమ్ము తండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న అధికారులతో కలిసి పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్. ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ గ్రామ కార్యదర్శి తో ఇంటింటా ఇందిరమ్మ సర్వే కార్యక్రమాన్ని సందర్శించిన శ్రీనివాస్ నాయక్, ప్రతి గ్రామంలో నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పనిచేస్తున్నారని, మండలంలో 33 గ్రామాల్లో వేగవంతంగా ఇందిరమ్మ సర్వే నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బడుగు బలహీన వర్గాలు కు ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అందే విధంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని, మండలంలోని పలు స్కూల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం గానీ తాగునీరు గాని మరుగుదొడ్ల సౌకర్యం కల్పించే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు అధికారులతో సమయం చేసుకుంటూ అర్హులను గుర్తించి ప్రజా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా కృషి చేయాలని శ్రీనివాస్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకొమ్ము తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భావ్ సింగ్, నాయకులు రాజు నాయక్, వీరన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, చెరువు కొమ్ము తండా గ్రామ జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ కళాశాలల కాలేజీ ఫేస్ట్..




హనుమకొండ డిసెంబర్ 30 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ అంబేద్కర్ భవన్లో నారాయణ కాలేజీ ఫేస్ట్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డైరెక్టర్,ప్రిన్సిపల్,కరస్పాండెంట్ పాల్గొని మాట్లాడుతూ విద్యతోపాటు సాంస్కృతిక కార్యకలాపాలు కూడా విద్యార్థుల మనోవికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని అందులో భాగంగానే సోమవారం రోజు హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో కాలేజీ ఫెస్ట్ నిర్వహించామని అన్నారు. అలాగే రాబోయే పరీక్షల్లో నారాయణ కాలేజీ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని దేశానికి,తల్లిదండ్రులకు చదివిన కళాశాలకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జ్ఞానేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి,కరస్పాండెంట్ సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డీఎంజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక

### - జిల్లా అధ్యక్షులుగా 'మల్లె బోయిన లింగయ్య'

### - జిల్లా ప్రధాన కార్యదర్శి 'రాం నరసింహ'

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్(డి ఎంజేయు) నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో వ్యవస్థాపకులు ఎంపల్లి ముతేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్,జాతీయ గౌరవ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జిల్లా నిర్మాణ బాధ్యులు బొడ్డు అశోక్ నూతన కమిటీని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా మల్లెబోయిన లింగయ్య,ప్రధాన కార్యదర్శిగా రాం నరసింహ, ఉపాధ్యక్షులుగా చాంద్,అనిశెట్టి సతీష్,నాగేశ్వర్ రావు,దేవేందర్, సహాయ కార్యదర్శులుగా చెన్నం మోహన్,దాసిం మహేశ్వరరావు, రాందాస్,రబ్బాని తో పాటు మరికొంత మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## పటిష్టమైన భద్రత

మధిర డిసెంబర్ 30 (ప్రజా కలం న్యూస్) నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ ఖమ్మం కమిషనరేట్ లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సున్నితమైన ప్రాంతాలలో పోలీసు పికెట్‌లతో పాటు మతపరమైన ప్రార్థనా స్థలాలు, ప్రధాన రహదారులు, సినిమా థియేటర్లు, లకారం ట్యాంక్‌బండ్, వెలుగుమట్ల అర్బన్ పార్కు తదితర పబ్లిక్ పార్కుల్లో పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు



తెలిపారు. ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్. తగ్గించేందుకు ప్రధాన రహదారులపై వెహికల్ చెకింగ్ నిర్వహించాలని, బాణసంచా పేల్చడాన్ని నిషేధించాలి. పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సర మొదటి రోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైక్స్ కార్లను ఇస్తే అయా వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం,మత్తు పదార్థాలు సేవించి నడపడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయంలో తల్లితండ్రులు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు తో పాటు ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కాబట్టి 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తరువాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ ఉండే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దయచేసి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంటలోపు పూర్తిచేసుకుని ఇళ్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని సూచించారు.

### షైన్ పాఠశాల విద్యార్థులకు

## మాక్ పోలింగ్ పై అవగాహన..

### - చైర్మన్ కుమార్ యాదవ్






హనుమకొండ డిసెంబర్ 30 ప్రజా కలం ప్రతినిధి

హన్మకొండ రాంనగర్ లోని షైన్ పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ,పోలింగ్,ఈవీఎంపై ఓటింగ్ విధానం,కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి పర్యవేక్షణలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు మాక్ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొని మరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి 4 పార్టీల నుండి 12మంది బాలురు, 12 మంది బాలికలు అభ్యర్థులుగా నామినేషన్ వేయగా,పోటీలో నిలిచిన 24 మంది కి గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు.

పాఠశాలలో ఉన్న సుమారు 650 విద్యార్థులంతా ఓటు వేశారు. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల అధినేత కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్‌ను నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు ఎలా అమర్చుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించి ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వినూత్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విద్యా సంస్థల అధినేత కుమార్ యాదవ్,రాంనగర్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు

## నిర్వహించుకుందాం

### - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ డిసెంబర్ 30 ప్రజా కలం ప్రతినిధి

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలు సూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు.




డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్,క్రైమ్,షీ టీమ్స్, పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు ఆర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరీటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని,వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహానాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని అలాగే వేగంగా వాహానాలు నడపడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని,రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం

### - యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు..

### - టి. యూ. డబ్ల్యూ. జే (ఐ.జే. యూ ) జిల్లా అధ్యక్షులు యం.డి షఫీ




ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30 ప్రజాకలం:–

రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లకు వచ్చే సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తానని టి. యూ. డబ్ల్యూ. జే (ఐ.జే. యూ ) జిల్లా అధ్యక్షులు యం.డి షఫీ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం యూనియన్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల వాసు దేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి షఫీ అహ్మద్ ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా లోని అన్ని మండల కేంద్రాల్లోని వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు రాష్ట్ర యూనియన్ నాయకుల ఆదేశాల మేరకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా త్వరలో యూనియన్ రాష్ట్ర నాయకులతో పాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క సహకారంతో సంబంధించిన రాష్ట్ర మంత్రుల దృష్టి కి తీసుకెళ్లేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. అదేవిదంగా జిల్లా కమిటీతో కలసి ప్రతి మండలంలో పర్యటించి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా మండలాల్లోని వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోరకు నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ సభ్యులు ఎవరైనా యూనియన్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే వారి పై చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. రాబోయే నూతన సంవత్సరంలో స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ల కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం షఫీ పలు అంశాలపై యూనియన్ జిల్లా కమిటీ సభ్యులతో చర్చించి యూనియన్ కి వ్యతిరేకంగా వ్యవహరించిన ఇద్దరిని తొలగించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, గంపల శివ, దాడుల నియంత్రణ కమిటీ అధ్యక్షులు జాలిగం శ్రీనివాస్, స్టేట్ ఈ సీ మెంబర్ ఎనగందుల కొమరయ్య, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు జినకల ప్రభాకర్, శ్రీను, చుంచు రమేష్, చింతల దేవేంధర్, ముంద్రాతి ప్రతాప్, నిమ్మగడ్డ శ్రీను, ధర్మపురి శ్రీను, జనగం దుర్గారావు, సంపంగి నాగరాజు, గూగులమూడి హరికృష్ణ, కావిరి నర్సింహరావు, గోల్కొండ రాజు, ఎనగందుల శంకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కాళోజి జూనియర్ కళాశాల

## 11వ వార్షికోత్సవ సంబరాలు




హనుమకొండ డిసెంబర్ 30 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ రామారం జగతి గార్డెన్స్ లో కాళోజి జూనియర్ కాలేజ్ 11వ సంవత్సర వార్షికోత్సవం కనుల పండుగగా కాలేజి యాజమాన్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ Y.K.S అధ్యక్షతన ఏర్పాటుచేసి ముఖ్య అతిథిగా యస్.శ్యాం సుందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికష్టపడి,క్రమశిక్షణతో,సమయ పాలనతో చదువుకున్నట్లైతే, ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ఇలాంటి కార్యక్రమాలునిర్వహించడం వల్ల పిల్లలలో సృజనాత్మకత,నైతిక విలువలను పెంపొందించవచ్చని,మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని అన్నారు. సుందర్ రెడ్డి మాట్లాడుతూ యువత యువశక్తిని ఒక సక్రమమైన మార్గంలో నడిచి దేశ అభివృద్ధికి తోడ్పడాలని,మంచి నాయకత్వ లక్షణాలను పెంచుకొని ప్రజాపాలకులు కావాలని సూచించారు. సాంస్కృతిక కార్య క్రమాలతో ఉర్రూత లూగించారు. అనంతరం గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు,తల్లి దండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో కాలేజి డైరెక్టర్లు కె. తిరుపతి రెడ్డి ఈ. అనిల్ రెడ్డి,టి. మధుకర్ రెడ్డి,యం. సతీష్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థలంతో పాటు ఫర్నిచర్ ఎత్తుకెళ్లిపోయారు..!

### - మాజీ ఎమ్మెల్సీ, ఎంపీ కడియం కావ్య పూర్తి బాధ్యత వహించాలి

### -కాసం ఓం నమశివాయను వెంటనే అరెస్టు చేయాలి

### - ఆజంజాహి కార్మికుల డిమాండ్

వరంగల్ : వరంగల్ నగరంలోని ఆజంజాహి కార్మికుల భవనం కూలగొట్టి అందులో కార్మికులకు సంబంధించిన విలువైన పత్రాలు, బీరువాలు, కుర్చీలు, దర్వాజాలను కాసం ఓం నమశివాయ ఎత్తుకుపోయారని కార్మికులు ఆరోపించారు. సోమవారం అజంజాహి కార్మికుల యూనియన్ కార్యాలయ స్థలంలో సుమారు



వందమంది కార్మికులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ రిటైర్డ్ కార్మికుల అధ్యక్ష , కార్యదర్శులు శ్రీనివాస్,కృష్ణ మాట్లాడుతూ కార్మికుల భవనాన్ని కూల్చి వారి ఆస్తిని ఎత్తుకు వెళ్ళిన కాసం ఓం నమశివాయను, అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిని వెంటనే పరిశీలించి కార్మికుల కార్యాలయ భవనాన్ని భూమిని కాపాడాలని కోరామన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, వరంగల్ ఎంపీ కడియం కావ్య పూర్తి బాధ్యత వహించి భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యేంతవరకు పోరాట రూపాన్ని చేపడతామని అలాగే ఓం నమశివాయపై చట్టపరమైన చర్యలు చేపట్టి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పదివేల కార్మికుల కోపానికి గురికావాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## సిటీ కాలేజీ విద్యార్థులకు డాటా సైన్స్ శిక్షణ

డాటా సైన్స్ శిక్షణతో భవిష్యత్తులో ఉత్తమ అవకాశాలు పొందవచ్చని, అలాంటి శిక్షణకు తమ కాలేజీ విద్యార్థులు ఎంపిక కావటం సంతోషంగా ఉంది అన్నారు సిటీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా. విప్లవ దత్ శుక్లా. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ అనే ఎన్ జి వో సంస్థ, టెక్స్ అకాడెమీ సహకారంతో తమ కాలేజీ విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించటానికి ముందుకు రావటం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. రెండు వడపోతల తరువాత శిక్షణకు ఎంపికైన 28 మంది విద్యార్థులకు కాలేజీలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ధృవపత్రాలను అందించారు. తమ విద్యార్థులు మూడు నెలల శిక్షణ అనంతరం వివిధ ఐటి సంస్థలలో డాటా సైన్స్ సంబంధిత ఉద్యోగాలకు అర్హులవుతారని, రాబోయే రోజులలో మరికొంతమంది విద్యార్థులను ఈ తరహా శిక్షణకు ఎంపికయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కంప్యూటర్ సైన్స్ విభాగాధ్యక్షులు డా. నాగేశ్వర్ తెలిపారు.

సిటీ కాలేజీ విద్యార్థుల కోసం గత సంవత్సర కాలంగా తాము నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తున్నదని అన్నారు ఎన్ జి వో ప్రతినిధులు సుమని, భరత్ మేరుగు. గతంలో తమ సంస్థ తరఫున కాలేజీ విద్యార్థులకు నగదు, పుస్తకాల రూపంలో స్కాలర్ షిప్పులు అందించామని, ఈ సంవత్సరం టెక్స్ అకాడెమీ తో కలసి ఐటి సంబంధిత సాంకేతిక శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రవణ్, అవంతి, బబిత, అనూష తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణ సామాజిక బాధ్యత

**ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సీటుబెల్ట్, హెల్మెట్ ధరించాలి**

**యాక్సిడెంట్స్ లో యువతే ఎక్కువ ప్రాణాలు కోల్పోవటం బాధాకరం**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం, డిసెంబర్ 30,(ప్రజా కలం)



రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ట్రాఫిక్ పోలీసులు, చలాన్లు రాస్తున్నారని సీటు బెల్ట్, హెల్మెట్ ధరించటం మంచి పరిణామమే అయినా సామాజిక బాధ్యతగా అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువకులకు అవగాహన కల్పించాలని కేఎల్ఆర్ కోరారు.తుక్కుగూడ కార్యాలయంలో 2024కు బైబై చెబుతూ 2025కు స్వాగతం పలికేందుకు ఆసక్తి చూపుతున్న యువతీయువకులకు పలు సూచనలు చేశారు.దేశవ్యాప్తంగా 1.70లక్షల మంది ఏడాదిలో ప్రాణాలు కోల్పోగా అందులో యువకులే 60 శాతం మంది ఉన్నారని కిచ్చెన్న వెల్లడించారు.

తెలంగాణలో ఈ ఏడాదిలో రోడ్డు ప్రమాదాలు 20,702 జరగ్గా 6వేల 500 మంది ప్రాణాలు కోల్పోయి వేలాది మంది గాయపడ్డారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను గౌరవించటం, ట్రాఫిక్ రూల్స్ పాటించటం, స్కూల్ సహా యాక్సిడెంట్ స్పాట్లను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మెట్రో నగరాల్లోనే ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతున్నాయని నిద్రలేని, రోడ్డు గుంతలు, పశువులు, పొగమంచు, అతివేగం సహా మద్యం మత్తులో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. విధిగా సీట్ బెల్ట్ పెట్టుకోవటం కనీస బాధ్యత అన్నారు. పోలీసులు, రవాణాశాఖ సంయుక్తంగా చేస్తున్న ప్రయత్నాలు, కఠిన నియమ, నిబంధనలు పాటిస్తే వాహనదారులు ప్రమాదాలకు దూరమై కుటుంబాలు సంతోషంగా ఉంటాయని కేఎల్ఆర్ తెలిపారు.

2025లో కొత్త ఆలోచనలతో యువత, పార్టీ నాయకులు భవిష్యత్ లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని సూచించారు.

# మృతురాలు కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణుల భరోసా

- మృతురాలు కుటుంబానికి బీఆర్ఎస్ 10వేల ఆర్థిక సహాయం
- మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



మహేశ్వరం,డిసెంబర్ 30, (ప్రజా కలం)

కడ్తాల మండల కేంద్రానికి చెందిన రాయికంటి సాలమ్మ మూడు రోజుల క్రితం మృతిచెందింది. స్థానిక బీఆర్ఎస్ నేతలు వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఇతర నేతలతో కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున వైస్ ఎంపీపీ 5,000 మరియు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి 5,000/- చొప్పున వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,రైతు డైరెక్టర్ మంగళ పల్లి నర్సింహ్మా,మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య, భిక్షపతి నాయకులు చెన్నయ్య, సురేష్, రమేష్, శ్రీరాములు,యాదయ్య,కరుణాకర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ 73 కేజీ కేటగిరీలో ప్రథమ స్థానం నిలిచిన పెద్ద గోల్కొండ కు చెందిన దేశపాగ దేవేందర్




శంషాబాద్, డిసెంబర్ 30, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన దేశపాగ దేవేందర్ శ్రీలతల కుమారుడు యశస్వి దేవ్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. 27 డిసెంబర్ నుండి 30 డిసెంబర్ వరకు ఎల్బీ స్టేడియంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో అండర్ 73 కేజీ కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. తల్లిదండ్రులు స్కూల్ ఉపాధ్యాయులు తోటి విద్యార్థుల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# బాలికల విభాగంలో రజిత పథకాన్ని సొంతం చేసుకున్న దేశపాగ అనన్య


శంషాబాద్, డిసెంబర్ 30, (ప్రజా కలం)



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన దేశపాక దేవేందర్ శ్రీలతల కూతురు దేశపాగ అనన్య శంషాబాద్ లోని డిఆర్ఎస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతుంది. సీఎం కప్ 2024 వషు స్టేట్ ఛాంపియన్షిప్ ఏట్ కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో అండర్ 18 గర్ల్స్ (-60కేజీ ) కేటగిరిలో 27 డిసెంబర్ నుండి 30 డిసెంబర్ వరకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన కుమారుడు యశస్వి దేవ్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు అండర్ 18 ( 60కేజీ ) బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రజక పథకాన్ని కైవసం చేసుకున్నారు.

# దాడి చేసిన దళితుడైన హెడ్మాస్టర్ రాములు ని పరామర్శించిన సిఐటి యూ ప్రజాసంఘాలు





- రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్
- శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ కవిత

మహేశ్వరం, డిసెంబర్ 30, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పనిచేస్తున్న హెడ్మాస్టర్ రాములు పై మతోన్మాదుల దాడిని నిరసిస్తూ ఈరోజు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులని, ఆయనని పరామర్శించడం జరిగింది. అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని నిలబెట్టాడని, కాలు తో తన్నాడని అబండలు వేస్తూ దళితుడైన ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేసిన వాళ్ళు ప్రధానంగా ప్రజాప్రతినిధులు బిజెపి నాయకులు ఆర్ఎస్ఎస్ వాళ్లు అయ్యప్ప స్వాములు ముసుగులో వచ్చి దాడి చేశారు. కొట్టి గాయ పరిచి బట్టలు చించేసి ఆ తర్వాత వేరే ఒక స్వీపర్ టీ షర్టు వేయించి విద్యార్థి కాళ్ళు మొక్కించుకున్నారు. ఈ దుర్మార్గమైన చర్యను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అందరిని జైలుకు పంపాలని సిఐటియు తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్,సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రమోహన్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ కవిత, సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామచందర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న సిఐటియు జిల్లా నాయకులు పెంటన్న, బాలరాజు, పోచమోని కృష్ణ,బాలాపూర్ శేఖర్, మహేశ్వరం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000 వేలు ఫిక్సిడ్ వేతనం






- పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సమస్యలను పరిష్కరించాలి
- రాష్ట్ర అధ్యక్షురాలు గంగమణి, రాష్ట్ర కోశాధికారి నీలాదేవి
- రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత

మహేశ్వరం, డిసెంబర్ 30, (ప్రజా కలం).

2024 డిసెంబర్ 15-31 వరకు ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆశా వర్కర్ల బస్ జాతాను జయప్రదం చేయాలని ఎం. బాలమణి రాష్ట్ర నాయకులు,ఎన్. పద్మ రాష్ట్ర సహాయ కార్యదర్శి,ఆర్.సాధన పి.జయలకి ఉపాధ్య కురాలు రాష్ట్ర అధ్యక్షురాలు,పి. గంగమణి ఆర్. నీలాదేవి రాష్ట్ర కోశాధికారి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాష్ట్ర సునీత కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000 వేలు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య శాఖ మంత్రి కి, రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం 2024 డిసెంబర్ 15-31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్ జాతా నిర్వహిస్తున్నాం. ఈ జాతాలో ఆశాలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామని ఎన్హెచ్ఎమ్ స్కీంలో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. రాత్రనక, పగలనకా నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమే. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషికాలు తగ్గించి రాస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారు. డెలివరీల సందర్భంగానైతే 2, 3 రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశాలు పడిగాపులు కాస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం ఆశాలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. ప్రతీ దాంట్లో 4, 5 కేసులుండాలని టార్గెట్స్ పెట్టి ఆశాలను ప్రభుత్వం టార్చర్ చేస్తున్నారని అశాస్త్రీయమైన పద్ధతిలో టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిస్తున్నారు. ఇంత చాకిరీ చేసినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలు అడుగుతున్న రూ.18,000/ -ల ఫిక్సిడ్ వేతనాన్ని మాత్రం నిర్ణయం చేయలేదు. కేవలం రూ. 9,900/-లు పనిని బట్టి పారితోషికాలు మాత్రమే చెల్లిస్తున్నారు. అనేక సందర్భాలలో ఈ డబ్బులు కూడా అందరికీ సమానంగా రావడం లేదని అన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

- న్యూ ఇయర్ వేడుకలకు నియమ నిబంధనలు పాటించాలి
- వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు
- కమిషనరేట్ వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు

మహేశ్వరం, డిసెంబర్ 30, (ప్రజా కలం)

నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు అన్నారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీసు వారి సూచనలు పాటించాలని మహేశ్వరం పోలిస్ వారు ప్రజలకు తెలియ జేస్తున్నామని అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పోలీసుల సూచనలు నిబంధనలు**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అని పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దని టపాసులు, డీజే లు నిషేధం.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.




మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు

రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం అని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దని ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని కోరారు. న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్స్ ఇవ్వవద్దని అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్ హెచ్ ఓ మహేశ్వరం హెచ్చరిస్తున్నారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని సి ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఆల్ ఇండియా వడ్డెర సంఘం జనరల్ సెక్రెటరీ గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసి వారి సమస్యలను విన్నవించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలు తిరిగి తన సంఘం తన జాతి అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి తెలపడం జరిగిందని గుర్తు చేశారు. ఈసందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... 2006వ సంవత్సరం లో తన తల్లి కీ"శే కూన మహాలక్ష్మి పేరు మీదుగా వడ్డెర పేద ప్రజల గృహ నిర్మాణం కోసం ఉచిత పట్టాలు పంపిణీ చేశానని, అధికారంలో ఉన్నా లేకున్నా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, జాతీయ యువజన అధ్యక్షులు రమేష్ ముంజల్కర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రమ, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నగేష్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొంత చిరంజీవి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులు ఎస్.మురళి, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి చిన్న, నియోజకవర్గ వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి వేడుకల పేరుతో ఆంక్షలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు :ఎస్సై నాగరాజు

అడ్డగూడూరు 30 డిసెంబర్ (ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల పరిసర ప్రాంతంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలనీ ఎస్సై నాగరాజు కోరారు.ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలనీ, పోలీసు వారి సూచనలు పాటించాలని ప్రజలకు సూచించారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డగూడూరు మండల పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు.డిసెంబర్ 31రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అడ్డగూడూరు పోలీస్ నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కొన్ని ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అడ్డగూడూరు పోలీసుల సూచనలు నిబంధనలు..నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటా0 పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.

టపాసులు,డీజేలు నిషేధం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం,వాహనాలు వేగంగా నడపవద్దు.రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు.ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.ఇల్లు,ప్రవేట్ ఆస్తులపై,వీధి దీపాల పై రాళ్ల వేయడం,అద్దాలను పగలగొట్టడం నేరం.ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేసింగ్,త్రిబుల్ రైడింగ్,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం,శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా%శీ% న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి,మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో,ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు.

ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి- న్యూ ఇయర్ ఆఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో




వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ అకౌంట్ వివరాలు,పిన్ నెంబర్ లు ఇవ్వవద్దు.ఆంక్షలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు అత్యవసర సమయంలో పోలీసు అధికారులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని ఎస్సై నాగరాజు కోరారు.



# నందిగామ మండల పరిదిలోని పిట్టల గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

నందిగామ డిసెంబర్ 30 ప్రజాకలం ప్రతినిధి

నందిగామ పరిదిలో గల పిట్టల గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించిన రంగారెడ్డి జిల్లా మాజీ ఎం.పీ.టీ.సీ ల సంగం అధ్యక్షులు కొమ్ము కృష్ణ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సోమవారం నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టల గూడ గ్రామంలో అధికారులు సర్వే చేపట్టారు. సర్వేలో భాగంగా. ఇంటి ఆహార పతకము కార్డు. ఆధార్ కార్డుతో ఇంటింటికి సర్వే చేపట్టి ఆన్లైన్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అర్హులైన పేద ప్రజలకీ ఇందిరమ్మ ఇళ్లు పక్కగా వచ్చేలా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గంగిశెట్టి శ్రీశైలం. కుమ్మరి కృష్ణ, తడకల జంగయ్య. జువ్వ కృష్ణయ్య. జువ్వ రాజు. అల్వాల శ్రీకాంత్. గంగిశెట్టి కిట్టు. ప్రమోద్. వసంత. పార్వతమ్మ. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థుల ఆహారాన్ని పరీక్షిస్తున్న: ఎంపీఓ ప్రేమలత

అడ్డగూడూరు 30 డిసెంబర్ (ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ హనుమంతు ఆదేశాల మేరకు విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరీక్షిస్తున్న ఎంపివో హేమలత సోమవారం రోజు పాఠశాలను సందర్శించి వంటశాలలో ఆహారాన్ని ఎలా ఉందని పరీక్షించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వారు హెచ్చరించారు. విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కార్యాలయం సిబ్బంది జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్.ఎం సునిత తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపులో దొంగతనానికి వచ్చి ఫుల్లుగా తాగి పండుకున్న దొంగ

మెదక్ డిసెంబర్ 30(ప్రజాకలం ప్రతినిధి)మద్యం షాపులో దొంగతనానికి వచ్చి ఫుల్లుగా మద్యం తాగి నిద్ర పోయినా దొంగ.నార్సింగ్ మండల కేంద్రంలోని కనకదుర్గ వైన్స్ లో దొంగలు పడ్డారు. యధావిధిగా రోజు మాదిరిగానే ఆదివారం రాత్రి 10గం కు వైన్స్ మూసివేసి యజమాని ఇంటికి వెళ్ళిపోయాడు,సోమవారం ఉదయం వైన్స్ ఓపెన్ చెయ్యగా అందులో ఇతర రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి నిద్రపోయి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.దొంగతనానికి వచ్చి మద్యం సేవించి మత్తులో నిద్రపోయి ఉండటంతో 108 అంబులెన్సు లో రామాయంపేట ఆసుపత్రి కీ తరలించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని పర్శగౌడ్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి వైన్స్ మూసివేసి ఇంటికి వెళ్ళామని, సోమవారం ఉదయం షాపు ఓపెన్ చేసేసరికి ఓ వ్యక్తి ఫుల్లుగా తాగేసి పడుకున్నాడని సీసీ కెమెరాలు హార్డ్ డిస్క్ లను డబ్బు మద్యం సంచిలో మూట కట్టుకుని అతిగా మద్యం సేవించి స్పృహ కోల్పోయాడని ఆయన తెలిపారు.



# మందులు చిందులు వద్దు

## మారే సంవత్సరాన్ని మంచికోసం ఆహ్వానిద్దాం -పి వై ఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ

**భూదాన్ పోచంపల్లి: డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి)**

డిసెంబర్ 31 అనగానే తాగాలి తాగి ఊగాలి అనే మనస్తత్వంలోకి నేటి యువత వెళ్ళిపోయిందని, ఆ దారి నుండి పక్కకి వచ్చి నూతన సంవత్సరాన్ని కొత్త ఆలోచనలతో ఆహ్వానించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై. ఎల్.) పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ యువతరాన్ని కోరారు. డిసెంబర్ 31 పేరుతో దేశంలో వేల కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, కొత్త సంవత్సరం అంటే ఖచ్చితంగా తాగాలి అనే విదంగా యువతరం మారిందనీ, కష్టపడి పని చేసి ఒకరు, ఇంట్లో అమ్మానాన్నల్ని ఇబ్బంది పెట్టి ఒకరు, ఇంట్లో దొంగతనం చేసి ఒకరు ఇలా వేల రూపాయలు పెట్టి 31 పేరుతో తాగి తందనాలాడుతున్నారని, మద్యం మత్తు సరిపోక యువత డ్రగ్స్ వైపుకు ప్రయానిస్తుందని, పట్నం నుండి పల్లెటూరు వరకూ డ్రగ్స్ గంజాయి చేరిందని, వీటిపై స్పందించాల్సిన వ్యవస్థ చోద్యం చూస్తుందని, దాంతో విచ్చలవిడిగా గంజాయి వినియోగం సాగుతుందని, అది న్యూఇయర్ రాత్రి పేరుతో మితిమీరుద్దని, అలా కాకుండా యువతరం కొత్త సంవత్సరాన్ని తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎలా మెరుగుపరుచుకోవాలని, సమాజాన్ని ఏ విదంగా మంచి వైపుకి మార్చాలనే ఆలోచనలతో స్వాగతం పలకాలని, మధ్యరాత్రి వరకూ తాగి వాహనాలు నడుపుతూ ఇంటికి వెళ్తున్న సందర్భంలో ప్రమాదాలకు గురై చనిపోతున్న ఘటనలు రోజూ చూస్తున్నామని, కొద్ది గంటల మత్తు కోసం ఎన్నో ఏండ్ల భవిష్యత్తుని నాశనం చేస్కుంటు, కుటుంబాన్ని




అంధకారంలోకి నెడుతున్నారని, వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని యువత కొత్త సంవత్సరం అంటే మందు చిందులు పక్కకు త్రోసి, ప్రశాంతంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని శివ కోరారు.

అదే సందర్భంలో 31 పేరుతో ఎలా డబ్బులు దండుకోవాలని చూడడం కాకుండా ప్రభుత్వం నుండి ప్రజలని ముఖ్యంగా యువతరాన్ని కట్టడి చేసే చర్యలు తీసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కేవలం హైదరాబాద్ లేదా ముఖ్య పట్టణాలకే కాకుండా గ్రామాల్లోకి వెళ్లే రోడ్లపై కూడా నిర్వహించాలని, గంజాయి విక్రయం పెరుగుతున్న తరుణంలో దానిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి క్రయవిక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని శివ డిమాండ్ చేశారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**భూదాన్ పోచంపల్లి: డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి)**

మండల పరిధిలోని దేశ్ముఖి గ్రామంలో సోమవారంఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది నర్ర మాధవి 23, వరంగల్ జిల్లా వాయల్ పల్లి జనగాం కి చెందిన నర్ర నాగరాజు వడ్డరి పని నిమిత్తం 13 సంవత్సరాల క్రితం దేశముకి గ్రామానికి వచ్చి నివాసం ఉండి జీవనం కొనసాగిస్తున్నారు వికలాంగుడు కాగా ఇతనికి 2017 లో నర్ర మాధవి తో వివాహంగా ఇతనికి రెండేళ్ల బాబు, పది నెలల పాప ఉందీసోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో భర్త, అత్త కూలి పని వెళ్లడంతో ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో ఇంట్లో ఉన్న బాబుని బయటకు వెళ్ళమని తలుపు గడియ పెట్టుకొని దూలానికి ఉరేసుకొని మృతి చెందింది.చుట్టుపక్కల వాళ్ళు బాబు ఒక్కడే ఉండాలి గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా మాధవి ఉరి పెట్టుకొని వేలాడుతుండగా ఇరుగుపొరుగుకు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకున్నారు .మృతికి కారణం ఇంకా తెలేయ రాలేదు.




# బెల్టు షాపులకు తరలిస్తున్న మద్యం సిజ్

మెదక్ ప్రజా కలం ప్రతినిధి డిసెంబర్ 30

మండల కేంద్రమైన రేగోడు వైన్స్ నుండి గ్రామాల్లోకి అక్రమంగా తరలిస్తున్న మద్యం తీసుకు వెళుతున్న ఆటోను మర్పల్లి గ్రామ శివారులో మద్యం షాపులకు తరలిస్తున్న ఆటోను పట్టుకొని సిజ్జు చేసి మెదక్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు కేసు నమోదు చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు



# మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే

ఎల్లారెడ్డి డిసెంబర్ 30 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ విజేతలను ఉపాధ్యాయులు ప్రకటించారు. తెలుగు మీడియంలో మొదటి స్థానంలో పి మహేశ్వరి (జెడ్పి జిహెచ్ఎస్ వైఎల్ఆర్), రెండవ స్థానంలో కే నాగలక్ష్మి (జడ్పీహెచ్ఎస్ అడివి లింగాల), మూడవ స్థానంలో టీ నవ్య (జడ్పీజి హెచ్ఎస్ వైఎల్ఆర్), నాలుగో స్థానంలో జే కవిత (జెడ్పి జి హెచ్ఎస్ వైఎల్ఆర్) లు నిలిచారు. అలాగే ఇంగ్లీష్ మీడియం లో మొదటి స్థానంలో సిహెచ్ పావని (టీజీ ఎంఎస్), రెండవ స్థానంలో కే అంజలి (టిజిఎంఎస్), మూడవ స్థానంలో కే శరణ్య (కేజీబీవీ), నాలుగో స్థానంలో కే వైష్ణవి (జడ్పిహెచ్ఎస్ మత్తమాల్) లు నిలిచారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యన్.ఆంజనేయులు, ఉపాధ్యాయులు గణపతి, మురళి, విట్టల్, రాజశేఖర్, పీఈటీ టిజి ఎంఎస్ విజయశ్రీ, సోహరాణి, శారద, సుజాత, సావిత్రి దేవి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కు వినతి



వలిగొండ డిసెంబర్ 30 ప్రజాకలం:మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్లో విద్యార్థిని లపై దాడిచేసి గాయపరిచిన ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావును ఎస్ఎఫ్ఐ విద్యార్థులు సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇటీవల పాఠశాల విద్యార్థినిలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయంపై విచారణ చేసి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,సతీష్,భవానీ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాలయంలో మాస శివరాత్రి పూజలు

శామీర్ పేట, డిసెంబర్ 30 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. ఆదివారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు చెందిన భజన మండలి సభ్యుల భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.





## వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ
## స్వామివారిని ఊరేగిస్తున్న మాలదారులు భక్తులు

నాగిరెడ్డిపేట్ డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి): నాగిరెడ్డిపేట్ మండలం గోపాల్ పెట్ లో సోమవారం అయ్యప్ప మహా పడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అందంగా అలంకరించిన ట్రాక్టర్లో ఉంచి బాజా బజంత్రీలు డీజే సౌండ్ ద్వారా అయ్యప్ప పాటలు పాడుకుంటూ శోభ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మంగళ హారతులు సమర్పించి స్వామిని వేడుకున్నారు. అనంతరం స్వామి వారిని వేణు గోపాల స్వామి ఆలయం వద్దకు చేర్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు చేశారు.వేద పండితులు వేద మంత్రోచ్చరణాల మధ్య అభిషేకు నిర్వహించారు. తొమ్మిది రకాల అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరణ చేశారు. అనంతరం 18 మెట్లు పూజ చేసి ఒక్కో మెట్టును జ్యోతి వెలిగిస్తూ 18 మెట్ల వరకు జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా మాల ధరించిన స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శరణం అయ్యప్ప శరణం అయ్యప్ప అంటూ స్వామిని కొలిచారు. ఈ పూజ కార్యక్రమంలో చాలా మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.అనంతరం స్వాములు భిక్ష చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి మండలం లోని చాలా మంది భక్తులు హాజరు అయ్యారు.

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి : ఇన్స్పెక్టర్ శ్రీనాథ్

### -రిసార్ట్స్, ఫామ్ హౌస్ ల నిర్వాహకులతో సమావేశం
### -మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

శామీర్ పేట, డిసెంబర్ 30 ( ప్రజా కలం ప్రతినిధి ) : నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపారు. సోమవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసార్ట్స్, ఫామ్ హౌస్ ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ.... నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించి వేడుకలు జరుపుకోవాలన్నారు. వేడుకల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి వారి ఇళ్లలో వేడుకలు జరుపుకోవాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల సూచనలు, నిబంధనలు.... నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి చేసుకోవాలన్నారు. తర్వాత కొనసాగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దని, టపాసులు, డీజే లు నిషేధమని చెప్పారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, వాహనాలు వేగంగా నడపవద్దని సూచించారు. రహదారులు బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించరాదని సూచించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దని, ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరమని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు తప్పవన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమా లైన నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుంచి ముందస్తా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నదని, ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్స్ ఇవ్వరాదని చెప్పారు. ప్రత్యేకపోలీసు బృందాలతో రిసార్టులు, ఫామ్ హౌస్ లు తనికి చేస్తున్నామని తెలిపారు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు రిసార్ట్స్ లను పరిశీలించి సూచనలు చేశారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఐ గంగాధర్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.






## చదువుతోనే సమాజంలో మార్పు

### మహిళల నైతిక అభివృద్ధి దేశాభివృద్ధి

### క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్, ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 30. మహిళల నైతిక అభివృద్ధి దేశ అభివృద్ధని, బాలికల చదువుతోనే సమాజ మార్పుకు నాంది, బాలికలు సామాజిక రుక్మాత్తులపై అవగాహన కలిగి ఉండాలని క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్, రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింలు, బాలల పరిరక్షణ అధికారి బూరుగుపల్లి రాజు అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో బాలల పరిరక్షణ, హక్కులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలలు మహిళ పై అనేక అరాచకాలు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటి నివారణ కోసం ప్రజలందరూ చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస అవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అలాగే విద్యార్థులు, పిల్లలు మొబైల్ ఫోన్ చూడడం సర్వసాధారణమైందని వారు మొబైల్ ఫోన్ లో ఏలాంటి యాప్ లు ఓపెన్ చేస్తున్నారు, మొబైల్ దేనికోసం ఉపయోగిస్తున్నారు, మొబైల్ వలన అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. బాలలకు రాజ్యాంగం ప్రకారం వారికి హక్కులు చట్టాలు కల్పించబడ్డవి వాటిని పొందే అధికారం బాలలకు ఉన్నాయన్నారు. వారి హక్కులకు భంగం కలిగించకుండా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. రాజ్యాంగం వారికి ముఖ్యంగా కొన్ని హక్కులను కనిపించింది. బాలలకుహాజీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కు వీటితోపాటు బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, చట్ట వ్యతిరేకంగా పిల్లల అమ్మకం కొనడం, బాల్యవివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, జీవినియల్ జస్టిస్ యాక్ట్, పిల్లల రక్షణ కోసం వారి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించే వరకు కష్టపడి చదవాలన్నారు. బాల కార్మికుల నిర్మూలన, బాల్యవివాహాలు జరిగితే కలిగే పరిణామాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందని, మహిళల నైతిక అభివృద్దే దేశాభివృద్ధి అని బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించారు. దేశంలో మొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే, అబ్దుల్ కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని పురుషులతో పాటు సమానంగ మహిళలు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్చార్జి ఎస్ఓ శ్రీలత, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు కనక స్వామి, కొంగర శ్రీనివాస్, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో డీజే లు నిషేధం

- శబ్ద కాలుష్యం సృష్టిస్తే ఉపేక్షించేది లేదు
- డిసెంబర్ 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- ప్రజలు ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి
- ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్

ఎల్లారెడ్డి డిసెంబర్ 30 ప్రజా కలం ప్రతినిధి : న్యూ ఇయర్ 2025 వేడుకల్లో డీజే లు నిషేధం అని, అధిక శబ్దం వచ్చే బాక్సులు కూడా వాడకూడదని నిబంధనలు అతిక్రమించి ఎవరైనా శబ్ద కాలుష్యం సృష్టిస్తే ఉపేక్షించేది లేదని ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ తెలిపారు.

ఈ మేరకు ఆయన సోమవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 డిసెంబర్ 31న తమ సిబ్బందితో కలిసి విస్తృతం గా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సంతోషాల నడుమ 2025 నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయున సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు.

పోలీసుల సూచనలు నిబంధనలు....

? డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

? డిసెంబర్ 31వ తేదీన మండల వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.

? మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.

? ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.




? ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.


? న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు ఎవరైనా విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

? మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.

? బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.

? మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.

పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించిన ట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించాలని, తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. అలాగే 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ, మండల ప్రజలకు పోలీస్ శాఖ తరపున ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజావాణికి 105 ఫిర్యాదులు


నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 30: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాసరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండిరగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేవగిరి రైలు ఓ గంట ఆలస్యం

### మరుగుదొడ్ల పరిస్థితి దారుణం

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 30: సోమవారం నిజామాబాద్ రైల్వే స్టేషన్ కు ముంబైకి వెళ్ళే దేవగిరి ట్రైన్ 3:48 రావల్సిందిపోయి 4:40 నిమిషాలకు వచ్చింది. ఇంచుమించు యాభై నిమిషాల పాటు ఆలస్యంగా ప్లాట్ ఫారం పైకి చేరుకుంది. అయితే ఇదే రైలు ఉదయం మంగళవారం ముంబైకి సరైన సమయానికి చేరుకుంటుందా లేదా అనే అనుమానం ప్రయాణికులకు కల్గడం సహజం. మరోవైపు నిజామాబాద్ రైల్వే స్టేషన్ భారీ మరమత్తుల్లో ఉంది.అయితే కొద్ది రోజుల్లో స్టేషన్ భవ్యదివ్యంగా రూపు దిద్దుకునే సమాచారం ఉంది. ఇది సంతోషకరమైన వార్త. అయితే ప్రస్తుతం స్టేషన్లోని ప్లాట్ ఫారం నంబర్ వన్ మీద ఉన్న మరుగుదొడ్ల పరిస్థితి అతి దారుణంగా ఉన్నాయి. పైగా దొడ్డికి వెళ్ళితే ప్రతి ఒక వ్యక్తికి పది రూపాయలు చార్జీ చెల్లించాల్సి వస్తుంది. జరగుతున్న మరమ్మత్తు పనుల్లో "మంచి టాయిలెట్లు" ఏర్పాటు కూడా చేయాలని యాత్రికులు కోరుతున్నారు. పై పేర్కొన్న సమస్యలపై సంబంధిత రైల్వే మంత్రులు అధికారులు ప్రయాణికుల విన్నపాలు నెరవేర్చాలని కోరుతున్నారు.





# విద్యార్థులకు పురాణ ఇతిహాసాలపై అవగాహన ఉండాలి

## మాధవానంద సరస్వతి స్వామి

మెదక్ డిసెంబర్ 30(ప్రజాకలం ప్రతినిధి) విద్యార్థుల్లో పఠనాసక్తి రోజురోజుకు తగ్గిపోతుందని కొల్చారం మండల రంగంపేట మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించడం కోసం కొల్చారం మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనం భాగవత రామాయణ ఇతిహాసాల కు సంబంధించిన అంశాలపై పరీక్ష పోటీలు నిర్వహించినట్లు స్వామి తెలిపారు.

ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థుల్లో పట్టణ శక్తి పెంపొందడంతోపాటు హిందూ సంస్కృతి సాంప్రదాయాలు పురాణ ఇతిహాసాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయడం మన ధర్మంన్నారు. అందుకోసమే కొల్చారం మండల స్థాయిలో



అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనము రామాయణ భాగవత ఇతిహాసాలపై స్వల్ప రూప ప్రశ్నలతో పరీక్ష పోటీలు నిర్వహించినట్లు స్వామి తెలిపారు. అనంతరం మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విజేతలకు పాఠశాల స్థాయిలో ప్రథమ దితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మాధవానంద స్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో, నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామి, ప్రముఖ సంస్కృత పండితుడు దోర్బల ప్రభాకర్ శర్మ, కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతుంది



- జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ కృషి అభినందనీయం
- జర్నలిస్టుల సొసైటీకీ స్థలం కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పు దిగ్భ్రాంతికరం
-వాస్తవానికి దూరంగా ఉన్నత న్యాయస్థానం స్పందన
-గత ప్రభుత్వం వెంటనే స్పందించి ఉంటే జర్నలిస్టులకు న్యాయం జరిగేది
-నల్గొండ ప్రెస్ క్లబ్ మీట్ ది ప్రెస్ లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి): ప్రెస్ క్లబ్ కార్యక్రమాలను కొనసాగించడానికి నల్గొండ ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా జర్నలిస్టులు ఎదురు చూస్తన్న ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పు దిగ్భ్రాంతి కలిగించింది.. ఐఏఎస్, ఐపిఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమానంగా జర్నలిస్టులను చూడడం నివ్వెరపరిచిందన్నారు. దీనిపై న్యాయనిపుణులతో సంప్రదిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లపై కమిటీ రిపోర్ట్ అందజేసిందని, హెల్త్ కార్డులపై భీమా కంపెనీలతో సంప్రదింపులు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన మాట్లాడారు.

జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీపై సుప్రీం కోర్టు తీర్పు పై :

గత పదేళ్లుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇళ్లస్థలాల సమస్యను కొలిక్కి తీసుకువస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పు దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దేశంలో ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేల సరసన జర్నలిస్టులను చేరుస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అందరినీ నివ్వెరపరిచింది. జర్నలిస్టులు ఏరకంగానే ఆ కోవలోకి వచ్చే పరిస్థితి లేదు. సుప్రీంకోర్టు అటువంటి వైఖరి తీసుకుంది అనేది ఇప్పటికీ అర్థం కావడం లేదు. ఐపిఎస్, ఐఏఎస్ అలిండియా అధికారులకు ఏ రాష్ట్రంలో పనిచేస్తున్నా ఒకే రీతిలో జీతబత్యాలు ఉంటాయి. అదే విధంగా పార్లమెంట్ సభ్యులకు దేశవ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎన్నికైనా.. ఒకే రీతిలో వేతనాలు ఉంటాయి. అలాగే ఎమ్మెల్యేలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన మేరకు అందరికీ ఒకే విధంగా వేతనాలు ఉంటాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో న్యాయమూర్తులు అర్థం చేసుకోని అంశం ఒకటి ఉంది. ఈ దేశంలో జర్నలిస్టులు అందరికీ ఒకే విధంగా వేతనం అమలులో లేదు. జాతీయ స్థాయి పత్రికల్లో పనిచేసే వారికి, ప్రాంతీయ భాష పత్రికల్లో చేసే పాత్రికేయులకు, చిన్న, మద్య పత్రికల్లో పనిచేసే వారికి వేతన వ్యత్యాసం చాలా ఉంది. పాకిస్తాన్ కంటే అధ్వాన్నంగా భారతదేశంలో పాత్రికేయులకు వేతనాలు అమలు తీరు ఉంది. 15 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసి అమలు జరపాలని ఇచ్చిన నోటిఫికేషన్.. కేవలం 22 శాతం జర్నలిస్టులకు, నాన్ జర్నలిస్టులకు మాత్రమే అమలు కావడం సిగ్గుచేటైన విషయం. అమలు చేయాల్సిన ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. అమలును చూడాల్సిన అంశాలను న్యాయస్థానాలు చొరవ చూపడం లేదు. అటువంటి న్యాయస్థానాలు జర్నలిస్టులను అలిండియా అధికారులతో సమానంగా చూడడం బాధాకరం. వాస్తవదూరంగా ఈ తీర్పు ఉంది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేవలం జవహార్ లాల్ హౌజింగ్ సొసైటీకో, తెలంగాణ కో సంబంధించినది కాదు.. ఇది భారతదేశం మొత్తానికి వర్తిస్తుంది. జర్నలిస్టు మిత్రులు ఇంకా అర్థం చేసుకోవడం లేదు. ఈ తీర్పును కచ్చితంగా వ్యతిరేకించాలి. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించాము. ఏ రకంగా ముందుకు వెళ్లాలి అనేదానిపై అడ్వకేట్ జనరల్ తో చర్చలు జరుగుతున్నాయి. సుప్రీం తీర్పు వాస్తవాలను ప్రతిభింభించేది కాదు.. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని ఇచ్చింది కాదని బావిస్తున్నాము. ఈ తీర్పు ఎంతవరకు వర్తిస్తుంది అనేదానిపైనా న్యాయనిపుణులతో చర్చిస్తున్నాము. 16, 17 ఏళ్ల తర్వాత ఒక చీఫ్ జస్టిస్ ఇచ్చిన తీర్పుపై మరో చీఫ్ జస్టిస్ తీర్పు ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. సొసైటీపై తీర్పు వెలువడిన వెంటనే రెండు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం స్పందించి ఉంటే ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాకే దీనిపై ప్రభుత్వం స్పందించింది. జర్నలిస్టులకు ఇళ్ల సమస్య మీద విశ్లేషించిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది."

అక్రిడిటేషన్ కార్డుల జారీ పై :

"గత ప్రభుత్వంలో రూపొందించిన నియమ నిబంధనలు న్యాయానికి వ్యతిరేకంగా ఉన్నాయని రెండు పర్యాయాలు హైకోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ నిబంధనలు రాజ్యాంగానికి, భావ స్వేచ్ఛకు వ్యతిరేకమని హైకోర్టు చెప్పింది. ఆ నిబంధనలు రామచంద్రమూర్తి కమిటీ ఇచ్చిన సిఫార్సులకు భిన్నంగా ఉన్నాయి. భాషా ప్రాతిపదికన అక్రిడిటేషన్ ల జారీలో తారతమ్యాలు చూపవద్దని, చిన్న పత్రికల పేరుతో తగ్గించడం భావప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకం అని కోర్టు వెల్లడించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పులను సవరించడానికి, ఉన్న సమస్యలను అర్థం చేసుకొని తాజా నిబంధనలు రూపొందించడానికి నెలన్నర కిందట ప్రభుత్వం స్పెషల్ కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఆరు సార్లు సమావేశమై ఒక నివేదికను ప్రభుత్వానికి (కమిషనర్ కు) అందజేసింది. ప్రభుత్వం దానిని ఆమోదిస్తే జనవరిలో కొత్త కార్డుల జారీకి చర్యలు ప్రారంభమవుతాయి.

జర్నలిస్టులకు హెల్త్ కార్డుల జారీపై :

ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హాయాం లో జర్నలిస్టులు కొంత మేర భరిస్తే మూడు వంతులు ప్రభుత్వం భరించి హెల్త్ కార్డులు జారీ అయ్యాయి. గత ప్రభుత్వం ఉద్యోగులకు, జర్నలిస్టులకు కలిపి ఒకటే జీవో విడుదల చేసింది. దాని ప్రకారం 700 కోట్ల పైన బిల్లులు పెండింగ్ ఉండడం వల్ల ప్రయివేటు కార్పోరేట్ ఆసుపత్రులు జర్నలిస్టులకు చికిత్స అందించేందుకు నిరాకరిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మీడియా అకాడమీ తరుపున ఒక ప్రతిపాదన చేశాము. గతంలో జర్నలిస్టుల నుంచి కొంత చెల్లించే విధానాన్ని తీసుకవస్తే బావుంటుందని పరిశీలిస్తున్నాము. 75 వేల మందికి హెల్త్ ఇన్సూరెన్స్ గురించి కంపెనీలతో సంప్రదిస్తున్నాము. ప్రీమీయం చెల్లించిన రోజు నుంచే అన్ని చికిత్సలు అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తున్నాము. గతంలో వివరాలు పరిశీలిస్తే.. దాదాపు 40 శాతం కంటే తక్కువ మంది వినియోగించుకున్నట్లు గుర్తించాం. మంత్రి గారితో సంప్రదించాము. తుదిదశలో చర్చలు ఉన్నాయని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా గారు తెలిపారు.

ఇక జర్నలిస్టులపై దాడులపై ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందించిన శ్రీనివాస్ రెడ్డి.. రోజురోజుకు మీడియా పై దాడులు పెరుగుతున్నాయంటే జర్నలిస్టుల నడుమ నెలకొన్న అనైక్యతే కారణమని అభిప్రాయపడ్డారు. మీడియా యాజమాన్యాల పాలసీల పేరుతో జర్నలిస్టులు సైతం అన్యాయాలను ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారని తెలిపారు. చాలా విషయాల్లో ప్రజలకు వాస్తవాలను సోషల్ మీడియా ద్వారానే తెలుస్తున్నాయని.. అయితే అక్కడ కూడా కొన్ని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నమాట వాస్తవమని అన్నారు. మీడియా అనేది కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాల పరిధిలో ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం జర్నలిస్టులకు సంక్షేమం అందించడం వరకే పరిమితం అని తెలిపారు. అనంతరం మొదటిసారి ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ప్రెస్ క్లబ్ కార్యవర్గం శాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## ఉనికి కోసమే కాంగ్రెస్ పై కవిత అబద్దపు మాటలు

**మాయమాటలు చెప్పడంలో కెసిఆర్ కుటుంబాన్ని మించిన వారు రాష్ట్రంలో లేరు**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 30:

ఉనికి కోసం కల్వకుంట్ల కవిత అబద్ధాలు మాట్లాడుతుంది. ఏ ప్రభుత్వ హయాంలో క్రైమ్ రేట్ పెరిగిందో ఏ ప్రభుత్వ హయాంలో క్రైమ్ రేట్ తగ్గిందో చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం మీరు సిద్ధమైతే మాతో చర్చకు రావాలి. టిఆర్ఎస్ హయంలో చేసిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పాపాలను కడుగుతూనే ప్రజలకు అభివృద్ధి పనులను చేస్తుంది. కేవలం కాంగ్రెస్ ను విమర్శించాలనే ఆలోచనతోనే కవిత నిజామాబాద్ కు రావడం జరిగింది. కానీ ఏ రోజు కూడా ఎంపీగా ఎమ్మెల్సీగా ప్రజలకు అందుబాటులో కవిత లేదని, పోలీసులను తమ స్వార్థాల కోసం వినియోగించుకున్న వ్యక్తులు టిఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, రైతు సోదరులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశాం. అదేవిధంగా వంట గ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకే అందిస్తున్నామని ,ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షల వరకు పెంచామని, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది. 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ సమయంలో రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ఆహారం గురించి పట్టించుకోక వారిని ఇబ్బందులకు గురి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డైట్ మరియు కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే నిజం షుగర్ ఫ్యాక్టరీ మూతపడింది. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ప్రారంభిస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ హయంలో లాగా ప్రతిపక్ష ఎంఎల్ఏలను కట్టడి చేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదు. దానివల్లని ఈరోజు టిఆర్ఎస్ బిజెపి ఎమ్మెల్యేలు ఎక్కడికైనా వెళ్లి ప్రభుత్వ అధికారులతో పనులు చేయించుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు కవితను మర్చిపోయారని కేవలం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం వల్ల మళ్ళీ ప్రజలలో గుర్తింపు ఉంటుందని కవిత అనుకోవడం చూస్తుంటే ఆది ఆమె అవివేకానికి నిదర్శనమని, ప్రజలు చేసిన అభివృద్ధిని మాత్రమే గుర్తుంచుకుంటారని దీనిని కవిత గుర్తు చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఏడాది పాలనలో ప్రజలకు రాక్షస పాలన నుండి విముక్తి లభించి ప్రజా పాలన అందించి ఇచ్చిన హామీలలో దాదాపు 80% హామీలను పూర్తి చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు పేరుతో రోడ్లకు గుట్ట భూములకు ,వెంచర్ గా మారిన భూములకు డబ్బులు వేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కేవలం సాగు చేసే భూములకే రైతుబంధు వేయాలనే ఆలోచనతో సాగు చేసే భూమిని క్రమబద్ధీకరిస్తున్న సందర్భంలో రైతుబంధు కొంచెం ఆలస్యం అవ్వడం జరుగుతుందని, కానీ ఖచ్చితంగా త్వరలోనే సంక్రాంతికి ముఖ్యమంత్రి రైతుబంధు విషయంపై ప్రకటన విడుదల చేస్తారు. పోలీసు వ్యవస్థ గతంలో కంటే భిన్నంగా ప్రజల రక్షణకే ముందుగా పనిచేస్తుందని, కేవలం కాంగ్రెస్ ను విమర్శించడం వల్ల కవిత గొప్ప వ్యక్తి కాదని ప్రభుత్వం చేసే మంచి పనులలో భాగస్వామ్ కావాలని కాంగ్రెస్ వచ్చిన ఏడాది పాలనలో ప్రజలకు ప్రజాపాలన అందించడం జరిగింది.



## కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించండి మాహో ప్రభో

**బ్రిగేడియర్,ఎమ్మెల్యే, సిఈఓలకు వినతిపత్రం**





హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల నిర్వహించాలని స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాప్రతినిధులు ఏకమై ఓ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ప్రజా సమస్యలు తీర్చేందుకు కంకనం కట్టారు. అందుకోసం జేఏసీ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్.వి.ఎన్. నంజుండేశ్వర, ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి గత ఐదేళ్లుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంతో, జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సభ్యులు శ్రీ తెలుకుంట సతీష్ గుప్తా ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్.వి.ఎన్. నంజుండేశ్వర, ఎమ్మెల్యే శ్రీ గణేష్ మరియు సిబిఎస్ సిఇఓ మధుకర్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.వెంటనే బోర్డుకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

2015 నాటి ఎన్నికలే,నేటికీ ఆ ఊసేలేదు– జేఏసీ

2015 జనవరి 11న కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు చివరిసారిగా నిర్వహించారని జేఏసీ స్పష్టం చేసింది.సుమారు పదేళ్ల కావస్తున్నా ఇప్పటి వరకు ఎన్నికలు జరగకపోవడంతో స్థానికలు తీవ్రం ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. పౌరుల ప్రాతినిధ్య హక్కులను అడ్డుకుంటుందని జేఏసీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించాలని భారత రాజ్యాంగం స్పష్టం చేసినా కూడా ఆ నియమాలను తుంగలో తొక్కారని స్పష్టం చేశారు.రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నికలు జరపకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమే అని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు జరపకపోవడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమే కాగా ప్రాతినిధ్యం లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను నిర్వహించాలిని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జై ప్రకాష్, సంసన్ రాజు, బి.యన్. శ్రీనివాస్, బొట్టు ప్రభాకర్, సరిత, .యాసిన్, ఉత్తరయ్యా, తదితరులు పాల్గొన్నారు

## యువ న్యాయవాదులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 30: సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు నాలుగు దశాబ్దాలకు పైగా న్యాయవాదిగా కొనసాగి పౌరసమాజానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన మరణం న్యాయవాద సమాజానికి తీరనిలోటని బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ అన్నారు. బార్ సమావేశపు హాల్‌లో నిర్వహించిన సంతాపసభలో ఆయన మాట్లాడారు. నలభైరెండేళ్ల న్యాయవాద ప్రస్థానంలో అలుపెరుగని ప్రాక్టీస్ చేశారని ఆయన కొనియాడారు. యువ న్యాయవాదులు మాధవరావు అధ్యయనశీలిని అలవర్చుకోవాలని జగన్ కోరారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సహచర న్యాయవాది, ఆత్మీయమిత్రుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. సమావేశంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేశ్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు కవిత రెడ్డి, జగదీశ్వర్ రావు, రాజారెడ్డి, భాస్కర్, పరుచూరి శ్రీధర్, రవీందర్, ఆశా నారాయణ తదితరులు మాధవరావుతో ఉన్న స్మృతులను గుర్తు చేశారు.అంతకుముందు జిల్లా కోర్టు ఆవరణంలో న్యాయమూర్తులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ఆధ్వర్యంలో సమావేశమై గొర్రెపాటి మాధవరావు కు సంతాపం ప్రకటించారు. సమావేశంలో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్, బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు చైతన్య, హరికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్, జిల్లా కోర్టు పిపి రాజేశ్వర్‌రెడ్డి, గవర్నమెంట్ లీడర్ ఆముదాల సుదర్శన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి న్యాయవాదులు పాల్గొన్నారు.



### మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రభుత్వ స్థలం

# ఆక్రమణ గుర్తైంది

### - గుర్తించిన రెవెన్యూ అధికారులు

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్** : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సూరారం గ్రామంలో సర్వేనెంబర్ 166,167లో ఎకరం 10 గుంటలు ప్రభుత్వ భూమి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన CMR schoolబిల్డింగులు ఆక్రమించుకొని ఆక్రమణ నిర్మాణం/ అక్రమ వినియోగంపై 2017లోనే




రెవెన్యూ అధికారులు బోర్డు నాటడమే కాకుండా ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇచ్చిన, బోర్డు తీసేసి దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని వాడకంపై డిసెంబర్ 24-2024 డిప్యూటీ ఎమ్మార్వో మరియు ఆర్డీవోకి బిజెపి నాయకులు ఆకుల సతీష్ ,నల్ల జై శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములు గుర్తించి బోర్డు నాటడం కాకుండా, అతి త్వరలోనే సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసి రక్షిస్తామని పేర్కొన్నారు. సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... అసెంబ్లీలో నగనాసి మాటలు చెప్పే మాజీ మంత్రి మల్లారెడ్డి ఇప్పుడు తన స్కూల్లో ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూవాక్రామాకు పాల్పడిన మాజీ మంత్రి మల్లారెడ్డిపై చర్యలు తీసుకొని భూ అక్రమ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాన్ని వెలికి తీసి మా ఫిర్యాదును స్వీకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నా హైడ్రా మరియు రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు చెప్పారు. కబ్జాలు చేసే నేతలకు ఇది చెంపపెట్టు లాంటిదని గుర్తు చేశారు.



## తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం

### -ఉద్యోగ్యులకు పదోన్నతులు కల్పిస్తాం
### -జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి):
పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న వారికి న్యాయం చేస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారులకు పదోన్నతులు కల్పిస్తున్నా.... క్షేత్ర స్థాయిలో పని చేసే ఉ ద్యోగులకు మాత్రం ఆ కళ నెరవేరడం లేదని తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సి. సతీష్ కుమార్ ఆవేధన వ్యక్తం చేశారు. ఇదే అంశాన్ని ఎండీ దృష్టికి తీసుకువెల్లగా ఆయన సానుకూలంగా స్పందించారని వివరణ ఇచ్చారు. రాబోయే రెండు మూడు రోజుల్లోనే ఉద్యోగులకు పదోన్నతి కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు యూనియన్ నేతలు స్పష్టం చేశారు. తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మాధుయాష్కీ గౌడ్ నేతృత్వంలో ప్రతి ఉద్యోగికు న్యాయం చేస్తామని రాఘవేందర్ రాజ్ వివరంచారు.ఇప్పటికే ఉ ద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్నామని ఒక్కొక్క హామీని అమలు చేస్తూ ఉద్యోగులుకు న్యాయం చేసేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కాలం గడిచినా తమకు న్యాయం జరగడంలేదని కొద్ది మంది తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని వారికి న్యాయం చేసేందుకు ఎండీ సానుకూలంగా స్పందించడంతో కొద్ది రోజుల్లోన్నే వారు కళ నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు రోజులో ప్రమోషన్ ఇస్తామని మాట ఇచ్చారు. నుండి ఆఫీసర్ ఆఫీసర్ ఆఫీసర్ నుండి సీనియర్ ఆఫీసర్ వరకు ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే పదోన్నతి కల్పించాలని వినతీ పత్రాన్ని అందదేశారు.ఈ కార్యక్రమంలో బి. దేవేందర్, ఎం. రాజా, అజయ్ నాథ్, ఎం.రామచందర్, సి.రాజు, బి.అశోక్, గౌస్ పాషా, యాదయ్య గుప్తా, జై శంకర్, లక్ష్మణ్ యాదవ్, విట్టల్ బాబు, బి.మహేష్.సి.సత్య బాబు,యాదయ్య గౌడ్ రాజ్ రెడ్డి, అల్లి శ్రవాన్ కుమార్, సయ్యద్ అక్తర్ అలీ పాల్గొన్నారు..












# అక్రమ నిర్మాణానికి సంకెళ్లు తెగాయా ?

## ప్లానింగ్ అధికారులకు పైసలు వచ్చాయా!

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నిర్లజ్జగా నిర్భయంగా ఓ బిల్డర్ నిర్మాణం చేస్తూ అధికారులకు వణుకు పుట్టిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలు అందాయా దీంతో అనుమతుల నిబంధనలు పాతరేశారు. ఏ మేరకు చర్య తీసుకుంటారో వేచి చూడాలి.**

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్.
అనుమతులు తక్కువ తీసుకొని భవన నిర్మాణాలు ఎక్కువ చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నిర్మాణదారులపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు విఫ్లమైతున్నారని ఆరోపణలు పెడుతున్నాయి. గాజులరామారం సర్కిల్ పరిధిలోని సూరారం డివిజన్ సూరారం విలేజ్, వినాయక నగర్, మస్తానా బిల్డర్స్, గాజులరామారం డివిజన్ వరిధిలో మహాదేవపురం, ఏరో నగర్, రాజిరెడ్డి వెంచర్, సోమిరెడ్డి వెంచర్, కైలాస్ హిల్స్, తదితర ప్రాంతాల్లో అక్రమ భవన నిర్మాణాలు జోరు పెరిగాయని స్థానికులు ఆరోపించారు. సుమారు 100 భవనాలు అక్రమంగా కడుతూ వారికి వత్తసు పలుగుతున్న మున్సిపల్ అధికారులు సొంత ఆదాయంపై శ్రద్ధ చూపిస్తున్నారు తప్ప ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు నింపుకుంటున్నారు. అనుమతులు ఇస్తున్న అధికారులే అదనపు అంతస్తులు, భవనాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా కాలయావన




చేస్తున్నారని స్థానికులు విమర్శించారు. అదే సామాన్య ప్రజలు నిర్మాణాలు చేపడితే గద్దల్ల వాలిపోయి వారిని బెదిరిస్తున్నారని ఆరోపణలు పెడుతున్నాయి.


మున్సిపల్ నిబంధనలకు తూట్లు పొడుస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆపై అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. ఫిర్యాదులు చేసిన పట్టించుకోని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోయారు. అధికారులు సక్రమంగా పనిచేస్తే ప్రజలపై అధిక భారాలు పడేందుకు అవకాశం లేదని స్థానికులు విచారం వ్యక్తం చేశారు. వినాయక నగర్ లో అడ్డగోలుగా భవన నిర్మాణాలు చేస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వివరిస్తున్నట్లు స్థానికులు వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. స్థానికుల విన్నపంపై పై అధికారుల చర్యలు ఏ మేరకు ఉంటాయో వేచి చూడాలి మరి!

# రోడ్లు వద్దన్న మొదటి ఎమ్మెల్యే శ్రీగణేష్

### -కంటోన్మెంట్ కు బ్లాక్ డే అన్నరామకృష్ణ- నియోజికవర్గంలో బీజేపీ ,కాంగ్రెస్ మద్య వార్

హైదరాబాద్,
డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి):
కంటోన్మెంట్ నియోజికవర్గంలో అభివృద్ధిని స్థానిక ఎమ్మెల్యే శ్రీగేష్ అడ్డుకుంటున్నారని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుదు రామకృష్ణ ఆరోపించారు. బోర్డు మీటింగ్ లో పాల్గొన్న ఆయనకు కనీస జ్ఞానం లేదని విమర్శించారు.ఎవరో రాసి ఇచ్చిన పేపర్ లను తీసుకువచ్చి బోర్డులో ప్రస్తావించడం సరికాగదని హితవు పలికారు. మరోవైపు ఆయనకు బోర్డు పై అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులను సైతం ఏర్పాటు చేస్తామని ఎద్దేవ చేశారు. అందుకోసం స్పీకర్ ప్రసాద్ కు లేఖ రాస్తామని స్పష్టం చేశారు.

జాతీయ స్థాయిలో ఎంపీ రాహుల్ గాంధీ, రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి ఎలా వ్యవహరిస్తున్నారో కంటోన్మెంట్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే అదే తీరులో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రోడ్లు వద్దన్న ఎమ్మెల్యే తీరు పై తీవ్రంగా మండిపడ్డారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇది బ్లాక్ డే అని స్పష్టం చేశారు.ఇక కాంగ్రెస్ పార్టీది దొంగ వైఖరిని దుమ్మెత్తారు.పొంతనలేని




ప్రతిపాధనలు తీసుకువచ్చిన బోర్డు పై రుద్దుతున్నారని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఖాయం-రామకృష్ణ జోస్యం

దేశంలో బీజేపీకి మద్దతు రోజు రోజుకు పెరుగుతోంది. ఇటు దక్షిణాదిలో కూడా భారతీయ జనతా పార్టీకి మంచి రోజులు వస్తున్నాయి. తాజాగా బీజేపీ పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాని భారీ స్థాయిలో స్పందన లభించింది. దీనితో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని బోర్డు నామినేటెట్ సభ్యుదు రామకృష్ణ జోస్యం చెప్పారు. నియోజికవర్గంలో బీజేపీ పార్టీని వీడుతున్న వారు ఉన్నా ఒక్కరు వెల్లిపోతే వెయ్యి మంది పార్టీలోకి వస్తారని స్పష్టం చేశారు.

భూసేకరణలో కంటోన్మెంట్ వాసులకు అన్యాయం

నియోజికవర్గంలో రాష్ట్రప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్స్ కోసం స్థల సేకరణ చేస్తున్నారు. స్థానికంగా 200 ఫీట్ల దూరం వరకు భూమిని సేకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం కంటోన్మెంట్ ప్రాంతంలోనే ఈ విధానంను అనుసరిస్తున్నారి ఆయన ఆరోపించారు. మిగతా ప్రాంతాల్లో కేవలం 40 ఫీట్ల నుండి 60 ఫీట్లు మాత్రమే సేకరిస్తున్నారని వివరణ ఇచ్చారు. కేవలం స్థానిక ప్రజలకు అన్యాయం చేసేందుకు మాత్రమే ఈ విధానంను అవలంభిస్తున్నారని ఆరోపించారు.

నీళ్ల కోసం ప్రజల పోరాటం తప్పదు

గ్రేటర్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ఎలా సకరిస్తుందో అదే విధానంతో కంటోన్మెంట్ ప్రజలు దాహం తీర్చాల్సిన అవసరం ఉందని రామకృష్ణ స్పష్టం చేశారు. నీటి సరఫరా చేసిన తర్వాత గ్రేటర్ ప్రజలు చెల్లించే ఫన్నును కంటోన్మెంట్ లో కూడా అదే విధానంను అమలు చేయాలని కోరారు. కానీ అందుకు భిన్నంగా 13.6 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ప్రజల పై ప్రభుత్వానికి ప్రేమ లేదాని ప్రశ్నించారు. డే బై డే తాగేందుకు నీళ్ల ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉ ందని గుర్తు చేశారు. ఇటు అధిక ఫన్ను పై ఇటు నీటి సరఫరా పై ప్రజుల పోరాటం చేసేందుకు సిద్దంగా ఉన్నారని స్పష్టం చేశారు.

# తెలంగాణలో గిరిజన విద్యపై సదస్సు.. పాల్గొన్న ప్రొఫెసర్లు,మేధావులు

హైదరాబాద్, డిసెంబర్ 30 (ప్రజాకలం ప్రతినిధి):
తెలంగాణ గిరిజన అభివృద్ధి అధ్యయన సంస్థ ఐటీడీఎస్,బిఆర్ విఆర్ఆర్ ఉమెన్స్ కాలేజ్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సంయుక్తంగాతెలంగాణలో గిరిజన విద్య,ప్రస్తుత స్థితి,సవాళు ్ల,విధాన పరిష్కారాలు అనే ఒక రోజు సదస్సును హైదరాబాద్‌లోనిమాదాపాటి హనుమంతరావు గర్ల్స్ హై స్కూల్ క్యాంపస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ వి.ఎం.మానోహార్ ప్రసాద్, ప్రొఫెసర్ కె.ముత్యం రెడ్డి,ఐటీడీఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.శివారెడ్డి,ఐటీడీఎస్ సెక్రటరీ డాక్టర్ వి.మల్లికార్జున నాయక్, అదనపు డైరెక్టర్ వి.సర్వేశ్వర రెడ్డి, ప్రొఫెసర్,ఎమ్మెల్సీ ఎం.కొదండరాం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాలసీ నిర్ణేతలు,విద్యావేత్తలు మరియు ఇతర భాగస్వామ్యులకు తెలంగాణలో గిరిజన విద్యను మెరుగుపరచడానికి సవాళ్ల మరియు అవకాశాలపై చర్చించడానికి ఒక వేదికగా నిలిచింది. ఈ సమావేశానికి ప్రొఫెసర్ కె.ముత్యం రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించి,గిరిజన సమాజాల కోసం సమగ్ర విద్యా విధానాల ప్రాముఖ్యతను ప్రస్తావించారు.
అనంతరం ఐటీడిఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.శివారెడ్డి మాట్లాడుతూ గిరిజన విద్య యొక్క ప్రస్తుత స్థితిపై సవివరమైన విశ్లేషణను అందించి, ప్రధాన సవాళ్లను హైలైట్ చేసి, ప్రాయోగిక పరిష్కారాలను సూచించారు.ఈ సందర్భంగా ఐటీడిఎస్ సెక్రటరీ డాక్టర్ వి.మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ గ్రామ స్థాయి భాగస్వామ్యం,గిరిజన ప్రాంతాల్లో విద్యా ఫలితాలను మెరుగుపరచడానికి స్థిరమైన వ్యూహాల అవసరాన్ని ఉందని తెలియజేశారు.
ప్రొఫెసర్,ఎమ్మెల్సీ ఎం.కొదండరాం గిరిజన సమాజాల సాధికారతలో విద్య యొక్క పాత్రపై ప్రేరణాత్మక ప్రసంగంతో సదస్సును ప్రారంభించారు.మాజీ ఐఏఎస్ వి.ఎం.మానోహార్ ప్రసాద్ మాట్లాడుతూ దూర ప్రాంత గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రాప్తిని మెరుగుపరచడంపై తన పరిపాలనా అనుభవాలను పంచుకున్నారు.అదనపు డైరెక్టర్ వి.సర్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ విభాగం, ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రాముఖ్యతపై చర్చించారు.సదస్సులో పాఠ్యాంశాల నవీకరణ,డిజిటల్ విద్యా సాధనాలు మరియు గిరిజన విద్యను మెరుగుపరచడానికి సామర్థ్య నిర్మాణంపై చర్చలు జరిగాయి. కార్యక్రమంలోపాల్గొన్న



వారు భవిష్యత్తులో గిరిజన విద్యను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ప్రాజెక్టుల కోసం సహకార అవకాశాలను అన్వేషించారు. అదనపు సమాచారం కోసంతెలంగాణ ఐటిడిఎస్ సెక్రెటరీ డాక్టర్ వి మల్లికార్జున్ నాయక్ ను సంప్రదించండి అన్ని తెలియజేశారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com